ప్రజాశక్తి
ఆదివారం 15 అక్టోబర్ 2023 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

భూ కుంభకోణంలో

ఎవరున్నా వదిలేది లేదు

ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరిగిన భూ కుంభకోణాల్లో ఎవరున్నా వదిలేది లేదని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆయన తనను కలిసిన విలేకర్లతో మాట్లాడారు. భూ కుంభకోణాలపై సిట్ విచారణ జరిగిందని, సిట్ రిపోర్టు ఇచ్చిందని తెలిపారు. ఆ వివరాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ త్వరలోనే మీడియాకు వివరిస్తారని తెలిపారు. తమ పార్టీ వాళ్లు ఉన్నా, తన పక్కన తిరిగే వారు ఉన్నా ఉపేక్షించవద్దని తాను కలెక్టర్, ఎస్పీని కోరానని చెప్పారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు రాజమండ్రి సెంట్రల్ జైలులో క్షేమంగా ఉన్నారని, ఒక కేజీ బరువు కూడా పెరిగారని వ్యాఖ్యానించారు. ఆయనకు అనారోగ్యంగా ఉంటే ప్రభుత్వం మెరుగైన వైద్యం అందిస్తుందని తెలిపారు. ఆయన ఆరోగ్యంపై తెలుగుదేశం పార్టీ నేతలు చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.

రిజర్వుడు స్థానాలపై

వైసిపిలో సందిగ్ధం

- సిట్టింగుల స్థానాలు మార్చే ఆలోచనలో అధిష్టానం
- సంతనూతలపాడుపై ఇన్‌ఛార్జి మంత్రి నాగార్జున దృష్టి
- మంత్రి సురేష్‌నూ మరోస్థానం నుంచి పోటీకి యోచన
- కొండపిపైనా ఇంకా స్పష్టతకు రాలేకపోతున్న పార్టీ నాయకత్వం

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

జిల్లాలో మూడు ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ స్థానాలపై వైసిపిలో సందిగ్ధం నెలకొంది. అభ్యర్థులపై అధిష్టానం ఓ నిర్ణయానికి రాలేకపోవడమే ఇక్కడున్న పరిస్థితికి అద్దం పడుతోంది. పార్టీపరంగానూ.. ఐ ప్యాక్ బృందాలు చేపట్టిన సర్వేల్లో ఎంతమేరకు సానుకూలత ఉందనే దాని కన్నా పార్టీలోని వివిధ స్థాయిల్లో ఉన్న నేతల మధ్య విభేదాలే సమస్యాత్మకంగా మారాయనే విశ్లేషణలు వస్తున్నాయి. పార్టీలో అంతర్గతంగా నాయకత్వ సమస్యలు అభ్యర్థులు గెలుపు, ఓటములపై ప్రభావం చూపేస్థాయికి చేరాయి. ప్రజల్లో ఎలా ఉన్నా ముందు పార్టీలోనే ఎమ్మెల్యేలకు, ఇన్‌ఛార్జిలకు వ్యతిరేకంగా మండలస్థాయి ప్రజా ప్రతినిధులు కత్తులు నూరుతున్నారు. టిక్కెట్లు ఇవ్వద్దంటూ సవాళ్లు విసురుతున్నారు. అయితే రిజర్వుడు స్థానాలుగా ఉన్న యర్రగొండపాలెం, సంతనూతలపాడు, కొండపి నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి. ఇక్కడ సామాజిక అంశం చాలా సున్నితమైంది. నాయకత్వం కూడా ఇక్కడ సవాలుగా మారింది. గెలిచిన ఎమ్మెల్యేలు అక్కడ పాలనా వ్యవహారాలు చూడాలా? లేక బలమైన సామాజికవర్గం నేతలు చెప్పిందే చేయాలా? అనే దానిపైనే ఈ మూడు నియోజకవర్గాల్లో తరతమ స్థాయిల్లో విభేదాలు తెరపైకి వచ్చాయి. ప్రధానంగా యర్రగొండపాలెంలో మంత్రి ఆదిమూలపు సురేష్‌నూ పార్టీ నేతలే ఇబ్బంది పెడుతున్నారన్నది నివేదికల సారాంశం. గతంలోనే ఆయనకు వ్యతిరేకంగా రెడ్డి సామాజిక వర్గం తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. మంత్రి సురేష్ వివాదాలకు దూరంగానే ఉంటారు. పార్టీలో ఆయనకు ఉన్న ప్రాధాన్యతల రీత్యాను తనదైన శైలిలో బాధ్యతలు నిర్వర్తిస్తూ అందరినీ కలుపుకొని పోయేందుకే ప్రాధాన్యత ఇస్తున్నారు. జిల్లా నాయకత్వంతో ఉన్న విభేదాలకు కారణాలు వేరైనా.. నియోజకవర్గంలో మాత్రం ద్వితీయశ్రేణి నేతలు తమకు పెత్తనం కావాలంటే తమకే ఇవ్వాలని ఆయనపై ఒత్తిళ్లు చేయడం జరుగుతోంది. మండల స్థాయి నేతలు పెత్తనం విషయంలోనే మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఎన్నికల్లో అన్నీ తానై చూసుకునే సురేష్‌కు గెలిచాకే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గం ఆయనపై కొంత గుర్రుగా ఉందని సమాచారం. కారణాలేమైనా ఆయన స్థానం మారుతుందనే ప్రచారం సాగుతోంది. గతంలోనూ ఆయన సంతనూతలపాడు నుంచి గెలిచారు. ఓటమి ▶ 3లో

మహిళలను గౌరవించనివారు

చరిత్రహీనులుగా మిగిలిపోతారు..

మంత్రి ఆర్కే రోజా..

మాట్లాడుతున్న మంత్రి ఆర్కే రోజా..

ప్రజాశక్తి-బాపట్ల

మహిళలను గౌరవించే సంప్రదాయాన్ని పాటించని వారు చరిత్ర హీనులుగానే మిగిలిపోతారని, అలాంటివారు రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఎందరో ఉన్నారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. శనివారం బాపట్ల మండలం కొండుభోట్లవారిపాలెంలో ఉమ్మారెడ్డి వెంకయ్య, కోటమ్మల స్మారక స్మృతి వనాన్ని రోజా మొక్కలు నాటి.. ప్రారంభించారు. స్మృతివనం శిలాఫల కాన్ని శాసనమండలి సభ్యులు ▶ 3లో

మృత్యువులోనూ వీడని బంధం

- బాతుల లారీని ఢీకొన్న కారు
- ఇద్దరు స్నేహితులు మృతి



మృతిచెందిన మల్లికార్జునరెడ్డి, బ్రహ్మారెడ్డి.. లారీని ఢీకొన్న కారు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

లారీడ్రైవర్ నిర్లక్ష్యం రెండు నిండు ప్రాణాలను బలిగొంది. జాతీయ రహదారిపై ముందు వెళుతున్న లారీ ఒక్కసారిగా ఆగడంతో వెనుక వస్తున్న కారు అదుపుతప్పి లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. శనివారం వేకువజామున మార్టూరు సమీపంలో చోటుచేసుకున్నాడు. ఎస్ఐ కోడూరి కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. గుంటూరు పట్టణం రైల్‌పేటలో నివాసం ఉండే చింత మల్లికార్జునరెడ్డి(49) తన మిత్రుడైన శ్యామలనగర్‌కు చెందిన మున్నంగి బ్రహ్మారెడ్డి(59)తో కలిసి గుంటూరులో కాటన్ మిల్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వీరిద్దరూ వ్యాపార లావాదేవీల నిమిత్తం నెల్లూరులో బకాయిల వసూళ్లకు వెళ్లి తిరిగి శుక్రవారం రాత్రి తమ కారులో గుంటూరు వెళుతున్నారు. నెల్లూరు నుండి సామార్లకోటకి బాతులను తరలిస్తున్న ఐషర్ వాహనం ఒక్కసారిగా నెమ్మదించడంతో దీని వెనుకనే వస్తున్న కారు లారీని బలంగా ఢీకొట్టి.. అడుగు భాగంలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న బ్రహ్మారెడ్డి, ముందు సీటులో ఉన్న మల్లికార్జునరెడ్డి తలలు పగిలిపోయి ఘటనాస్థలంలోనే మృతిచెందారు.

ఎస్ఐ కృషి అభినందనీయం

లారీని కారు ఢీకొన్న సమాచారం అందుకున్న ఎస్ఐ కోడూరి కమలాకర్ హుటాహుటిన ఘటన స్థలానికి తమ సిబ్బందితో ▶ 3లో

అశ్రునివాళి

నిరాడంబరుడు..నిగర్వి..
మానవతావాదిగా.. ప్రజలచే గుర్తింపబడి
సమాజంలో కీర్తి ప్రతిష్ట లు సంపాదించి..
కుటుంబ అభ్యున్నతి కోసం అహర్నిశలు
శ్రమించి, మాకు విద్యా బుద్దులు నేర్పించి
మాకు ఆరాధ్య దైవం అయిన మా తండ్రి
కీ.శే పూసల చెన్నయ్య గారి
అకాల మరణానికి చింతిస్తూ..
వారి పవిత్ర ఆత్మకు శాంతి
చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ.

కీ. శే. పూసల చెన్నయ్య గారు
మరణం : 03-10-2023
ముప్పవరం, జె పంగులూరు (మం)

అశ్రునయనాలతో అంజలి ఘటిస్తూ..
భార్య : పూసల మాలక్ష్మమ్మ
కుమార్తె -అల్లుడు :
శింగరాజు నాగపద్మావతి - వెంకటరామయ్య
కుమారులు -కోడళ్ళు :
పూసల రఘురామయ్య, HM, ZPHS
ధనలక్ష్మి
పూసల సాంబశివరావు (లేటు)
లక్ష్మి సామ్రాజ్యం
పూసల గంగాధర్, ఎంపీటీసీ -
గాయత్రి
మనవళ్లు, మనుమరాళ్లు
మరియు
కుటుంబ సభ్యులు

గమనిక :- కీ. శే. పూసల చెన్నయ్య గారి పెద్దకర్మ 15-10-2023 ఆదివారం ముప్పవరం గ్రామం లోని మా స్వగృహం నందు జరుగునని తెలియజేయడమైనది.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలి: జడ్పీటీసీ

చెత్త బుట్టలు పంపిణీ చేస్తున్న జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి మండల పరిషత్ కార్యాలయంలో మండలం లోని 25 పంచాయతీలకు తడి, పొడి చెత్త సేకరణ బుట్టలను శనివారం పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీల సర్పంచులకు ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి చెత్త బుట్టలను సర్పంచుల ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలను చైతన్యపరచాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లికార్జునరావు, ఈఓఆర్‌డి ఒంగోలు అన్నమ్మ, వైస్ ఎంపీపీ లక్కిరెడ్డి తిరుపతిరెడ్డి, దమ్ము వెంకటయ్య, డి నాగేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ విజయమ్మను కలిసిన తాళ్లూరు జడ్పీటీసీ

విజయమ్మకు పుష్పగుచ్ఛం ఇస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-దరిశి: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సతీమణి, ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి తల్లి వైఎస్ విజయమ్మను ఒంగోలులో తాళ్లూరు జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, బెల్లంకొండ వారిపాలెం సర్పంచ్ పోశం సుమలత, శ్రీకాంత్‌రెడ్డిలు ఒంగోలులో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఒంగోలు వచ్చిన సందర్భంగా విజయమ్మను వారు కలిశారు.

ఐటిఐ సర్టిఫికెట్లు పోయినవి.

ప్రకాశం జిల్లా పిసిపల్లి మండలం మఱ్రికుంటపల్లికి చెందిన కల్లూరి రవికుమార్ తండ్రి పేరయ్య కు చెందిన ఐటిఐ సర్టిఫికెట్ మార్కుల మెమో 10-9.-2023. తేదిన మఱ్రికుంటపల్లి నుండి పీసీపల్లికి బైక్‌పై వెళుతుండగా జారిపడిపోయాయి ఎవరికైనా దొరికినచో ఈ క్రింది చిరునామాకు తెలియపరచగలరు

ఇట్లు ,
కల్లూరి రవికుమార్
తండ్రి కల్లూరి పేరయ్య.
మఱ్రికుంటపల్లి గ్రామం పోస్ట్
పీసిపల్లిమండలం.
ప్రకాశం జిల్లా.
ఫోన్ 9848168829 నెంబర్ : 9014264142

దావా సమను
మహారాజశ్రీ కనిగిరి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS.NO:396/2021

మాశిపోగు మార్క్ ...వాది
Vs
కొత్త రాజేష్ ...ప్రతివాది

To
కొత్త రాజేష్ S/o లేట్ శ్రీనివాసరావు, R/o D.NO : 11-93,1St వార్డు, పెద్ద మసీదు వీధి, కనిగిరి నగర పంచాయతీ & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరున వాది మీపై దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు నోటీసు పంపినను మీకు జారీ కానందున మీ నోటీసు నిమిత్తం తేదీ 30-10-2023కు వాయిదా వేసి యున్నారు. ఆరోజు ఉదయం 10.30 నిమిషములకు మీరు స్వయంగా గాని, మీ లాయర్ ద్వారా గాని పైకోర్టులో హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెయును. లేని యెడల దావా మీ పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా : 30.10.2023
// పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం //
ఇట్లు
అన్నపురెడ్డి బాల్‌రెడ్డి
వాది తరపు లాయర్,
కనిగిరి.

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి: మార్కాపురం
ఎంవిఓపి 23/2021

బిరగాని మల్లేశ్వరి ... వాది
వర్సెస్
పేరూరి వెంకటసుబ్బారావు మరియు ఐదుగురు .... ప్రతివాదులు

టు,
శ్రీరామ్ వెంకటరావు, తండ్రి: వెంకటస్వామి,
నివాసం: ఇంటి నెం: 2-19, చెట్టిచెర్ల గ్రామం,
బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా.

పైన తెలిపిన ఎంవిఓపి 23/2021 నందు 5వ రెస్పాండెంట్ అయినటువంటి శ్రీరామ్ వెంకటరావు, తండ్రి: వెంకటస్వామిపై కోర్టు నందు క్లైం పిటీషన్ దాఖలు చేసి పలుమార్లు బత్తా కట్టియున్నారు. అయిననూ 5వ ప్రతివాది అయినటువంటి నీవు కోర్టుకు హాజరు పడి ఉండలేదు. దరిమిలా పై కేసును 23-11-2023వ తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున ఆ తేదీన ఉదయం 10:30 గంటలకు కోర్టు వారి ఎదుట నీవుగానీ, నీ తరపు అడ్వకేట్ ద్వారా గానీ హాజరై ఏదైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలసినది. లేనియెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి అనుమతితో //
వాయిదా: 23-11-2023
మధిరె మల్లికార్జునరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఐ.ఎ.నెం: 77/2023
ఓ.ఎస్.నెం: 5/2023

సాకం క్రిష్ణ రంగారెడ్డి .....పిటీషనరు
వర్సెస్
కొండవీటి ఇందిరాదేవి ..... రెస్పాండెంట్

టు,
కొండవీటి ఇందిరాదేవి
భర్త: విజయసారధి, వయసు: 56 సం॥లు
పేర్నమిట్ట గ్రామం, సంతనూతలపాడు మండలం,
ప్రకాశం జిల్లా- 523325.

పై నెంబరు దావాను వాది, ప్రతివాది పైన స్పెసిఫిక్ పర్‌ఫార్మెన్స్ నిమిత్తం దావాను దాఖలు చేసి ఉన్నారు. ఈ దావా నందు రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీరు షెడ్యూల్ ఆస్తిని ఇతరులకు విక్రయించకుండా కోరుతూ ఐ.ఎ.77/2023 నెంబరును దాఖలు చేసి ఉన్నారు. ఈ ఐ.ఎన నందు కూడా మీకు నోటీసులు అందుట లేని కారణంగా శ్రీ మార్కాపురం కోర్టు వారు పేపరు ప్రకటన ద్వారా ఐ.ఎ. నోటీసులు జారీ చేయమని ఆర్డర్ వేసి యున్నారు. కావున వాయిదా 31/10/2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా: 31/10/2023
మధిరె శ్రీరామిరెడ్డి
న్యాయవాది, మార్కాపురం.
సెల్: 9440183063.

నోటీసు
మహారాజశ్రీ మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ఒంగోలు
OS NO.551/2023

Between
కంది రవిశంకర్ ... వాది
వర్సెస్
గరికముక్కల విజయచంద్ర కుమార్ మరియు ఇతరులు ....ప్రతివాదులు

To
D1) గరికముక్కల విజయ చంద్ర కుమార్
తండ్రి వెంకటేశ్వర్లు, నివాసం
త్రోవగుంట గ్రామం ఒంగోలు మండలం
ప్రకాశం జిల్లా
D2) గరిక ముక్కల ప్రత్యూష
తండ్రి విజయచంద్ర కుమార్
నివాసం త్రోవగుంట గ్రామం ఒంగోలు మండలం
ప్రకాశం జిల్లా

పై దావా వాది మీపై 04-12-2013 తేదీన చేసిన రివో కేషన్ పత్రము రద్దుపరచమని మరియు పర్మినెంట్ ఇంజక్షన్ కొరకు మీపై దావా దాఖలు చేసి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు జారీ నిమిత్తం వాయిదా తేది 06-12-2023 కి వేసి ఉన్నారు. ఆరోజు ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని వకీలు ద్వారా కానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు లేనియెడల మీ పరోక్షమందు దావా తీర్మానించబడునని తెలియపరచడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //
ఇట్లు
నాగిశెట్టి మోహన్‌దాస్
మామిడాల మనోహర్
వాది తరపు న్యాయవాదులు
ఒంగోలు

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం:5/2023

సాకం క్రిష్ణ రంగారెడ్డి ..... వాది
వర్సెస్
కొండవీటి ఇందిరాదేవి ...... ప్రతివాది

టు,
కొండవీటి ఇందిరాదేవి
భర్త: విజయసారధి, వయసు: 56 సం॥లు
పేర్నమిట్ట గ్రామం, సంతనూతలపాడు మండలం,
ప్రకాశం జిల్లా - 523325.

పై నెంబరు దావాను వాది, ప్రతివాది పైన స్పెసిఫిక్ పర్‌ఫార్మెన్స్ నిమిత్తం పై నెంబరు దావాను దాఖలు చేసి ఉన్నారు. ఈ దావా నందు ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుంచి దావా సమనులు పంపిననూ మీరు తీసుకొనకుండా కాలాయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు మీకు దావా సమనులు పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున వాయిదా 31-10-2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు నీవు స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఖండితముగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా: 31-10-2023
మధిరె శ్రీరామిరెడ్డి
న్యాయవాది, మార్కాపురం.
సెల్: 9440183063.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No: 353/2021

భూమిరెడ్డి రమాదేవి ..వాది
వర్సస్
బొంతా శ్రీనివాసరెడ్డి .. ప్రతివాది

To
ప్రతివాది చిరునామా
బొంతా శ్రీనివాసరెడ్డి తండ్రి వెంకట రెడ్డి,
కొంగలవీడు గ్రామము, గిద్దలూరు మండలము,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 18-10-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ : 14-10-2023 ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No :144/2021

మునగంటి బ్రహ్మయ్య .. వాది
వర్సస్
పచ్చా శ్రీనివాసులు .. ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
పచ్చా శ్రీనివాసులు తండ్రి వెంకట సుబ్బయ్య,
మాజీ సైనికుడు, వెంకటేశ్వర కాలనీ,
గిద్దలూరు గ్రామము, గిద్దలూరు మండలము,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 19-10-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ 14-10-2023 ఇట్లు
శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No :275/2020

గొంటు రంగమ్మ ..వాది
వర్సస్
బోగిశెట్టి వెంకటేశ్వర్లు .. ప్రతివాది

To,
ప్రతివాది చిరునామా
బోగిశెట్టి వెంకటేశ్వర్లు తండ్రి చిన్నయ్య,
సాయిబాబా టెంపుల్ వెనుక, కూరగాయల మార్కెట్ దగ్గర, గిద్దలూరు టౌన్, గిద్దలూరు మండలము,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ రాగోరి దావా దాఖలు చేసినందున కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 19-10-2023 వ తేదీ వాయిదా వున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ : 14-10-2023 ఇట్లు
శ్రీ పి.యన్. శేషశయనా రెడ్డి.
శ్రీ యం.రంగారెడ్డి.
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No: 576/2022

సోమిశెట్టి రాజేశ్వరి ..వాది
యెదరి
సోమిశెట్టి రంగారావు మరియు ఇతరులు .. ప్రతివాదులు

To,
ప్రతివాదుల చిరునామా
D1) సోమిశెట్టి రంగారావు తండ్రి రంగయ్య,
జికె మోహన్ రెడ్డి హాస్పిటల్ వద్ద,
గిద్దలూరు టౌన్,గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.
D2) అన్నా రంగలక్ష్మమ్మ భర్త వెంకటరత్నం,
సత్యనారాయణస్వామి గుడి వద్ద,
మార్కాపురం టౌన్, మార్కాపురం మండలం,
ప్రకాశం జిల్లా.
D3) సముద్రాల లక్ష్మీదేవి భర్త బాల కోటేశ్వరరావు,
కొచ్చెర్ల కోట గ్రామం, మార్కాపురం మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో మీపై దావా పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు సమను నిమిత్తము 17-10-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 17-10-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 17-10-2023 ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
వాది పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A.No: 1083/2022
IN
O.S.No : 576/2022

సోమిశెట్టి రాజేశ్వరి .. పిటిషనర్/వాది
యెదరి
సోమిశెట్టి రంగారావు మరియు ఇతరులు ..రెస్పాండెంట్స్ / ప్రతివాది

To,
రెస్పాండెంట్స్ చిరునామా
R1) సోమిశెట్టి రంగారావు తండ్రి రంగయ్య,
జికె మోహన్ రెడ్డి హాస్పిటల్ వద్ద,
గిద్దలూరు టౌన్,గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.
R2) అన్నా రంగలక్ష్మమ్మ భర్త వెంకటరత్నం,
సత్యనారాయణస్వామి గుడి వద్ద,
మార్కాపురం టౌన్, మార్కాపురం మండలం,
ప్రకాశం జిల్లా.
R3) సముద్రాల లక్ష్మీదేవి భర్త బాల కోటేశ్వరరావు,
కొచ్చెర్ల కోట గ్రామం, మార్కాపురం మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ పిటిషన్ లో మీపై పిటిషన్ పరిహారం కొరకు దావా దాఖలు చేసి యున్నందున, మీకు నోటీసు నిమిత్తము 17-10-2023 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక తేదీ 17-10-2023 ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా కానీ, మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో సంజాయిషీ చెప్పుకోవలసియున్నది. లేని యెడల మీ పరోక్షమందు పిటిషన్ ను విమర్శించి తీర్మానించబడును

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ: 17-10-2023 ఇట్లు
కాకునూరి హిమశేఖరరెడ్డి,
పిటిషనర్ పరం న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

పెళ్లి చేయలేదని.. తండ్రిని హతమార్చాడు..

ఆపై గొంతు కోసుకున్న తనయుడు

ప్రజాశక్తి-మార్కాపురం

తనకు ముప్పయ్యేళ్లు దాటినా తన తండ్రి ఇంకా పెళ్లి చేయలేదని ఓ యువకుడు కన్నతండ్రిని కత్తితో గొంతు కోసి హతమార్చాడు. అనంతరం అదే కత్తితో తాను కూడా గొంతు కోసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. ఈ ఘటన మార్కాపురం మండలంలోని రాయవరం గ్రామంలో శనివారం తెల్లవారుజామున జరిగింది. గ్రామానికి చెందిన పత్తిపాటి బాలభద్రాచారి(57) వృత్తిరీత్యా వడ్రంగి పని చేస్తూ.. జీవనం సాగిస్తున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహం జరిపించాడు. కుమారుడు నారాయణకు 30 ఏళ్ల వయసు దాటింది. తరచూ తనకు పెళ్లి కావాలని తండ్రి బాలభద్రాచారిపై ఒత్తిడి చేసేవాడు. ఆయన కూడా అదే ప్రయత్నంలో ఉన్నా... ఎక్కడా కుదరలేదు. తండ్రీకొడుకులు ఎక్కడకు వెళ్లినా ఇద్దరూ కలిసే వెళుతుంటారు. కుమారుడు

మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ వెంకటేశ్వరనాయక్

నారాయణ మాత్రం తనకు ఈ జన్మలో పెళ్లి కాదని నిర్ణయించుకున్నాడు. తండ్రి బాలభద్రాచారిని విడిచి ఉండలేనని తలచిన నారాయణ ఈ లోకం నుంచి శాశ్వతంగా వెళ్లాలనుకున్నాడు. తన తండ్రిని చంపిన తరువాత తాను కూడా చనిపోవాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. శనివారం తెల్లవారుజామున రెండు గంటల సమయంలో మూత్రవిసర్జనకు తోడు రావాలని తండ్రి బాలభద్రాచారిని నారాయణ కోరాడు. దీంతో నారాయణ వెంట బాలభద్రాచారి వెళ్లాడు. రోడ్డు ఎక్కిన తరువాత తండ్రి బాలభద్రాచారిపై నారాయణ విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు. గొంతు, మెడ భాగంలో కోశాడు. దీంతో తండ్రి బాలభద్రాచారి అక్కడికక్కడే ప్రాణం విడిచాడు. వెనువెంటనే కుమారుడు నారాయణ కూడా గొంతు కోసుకున్నాడు. ఈ ఘటన తెలుసుకున్న స్థానికులు ఘటనాస్థలానికి వచ్చారు. చావుబతుకుల్లో ఉన్న నారాయణను 108 అంబులెన్స్‌లో మార్కాపురంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఘటనా స్థలాన్ని కంభం సిఐ రాజేష్, మార్కాపురం రూరల్ ఎస్ఐ వెంకటేశ్వరనాయక్ పరిశీలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రిజర్వుడు స్థానాలపై వైసిపిలో సందిగ్ధం

(మొదటిపేజీ తరువాయి)

ఎరుగని నేతగా ఉన్నారు. అధిష్టానం ఆయన్ను అక్కడే పోటీ చేయిస్తుందా? లేక స్థానం మార్చుతుందా? అనేదీ చూడాలి. ఇక తెలుగుదేశం నుంచి గూడూరి ఎరిక్షన్‌బాబును ఇప్పటికే పార్టీ అధినేత చంద్రబాబు అభ్యర్థిగా ప్రకటించారు. ఆయన ఎన్నికల్లో పోటీకి అవసరమైన పంథాలో ఉన్నారు. ఇక సంతనూతలపాడులోనూ ఇదే పరిస్థితి. ఇక్కడా ఎమ్మెల్యే సుధాకర్‌బాబుపై కొన్ని మండలాల నేతలు అసమ్మతిగా మారారు. నాగులుప్పలపాడు మండల నేతలకూ ఆయనకూ చాలా కాలంగా పడటం లేదు. ఇక్కడ బలంగా విభేదాలున్నాయి. మిగతాచోట్ల కూడా ఉన్నా సర్దుబాటు చేసుకుంటున్నారు. ఇక్కడా ఎమ్మెల్యే స్వతంత్రంగా వ్యవహరించడం పాలకపక్షంలో బలమైన సామాజికవర్గ నేతలకు ఇష్టం లేకనే అనే చర్చ సాగుతోంది. ఎమ్మెల్యే వైపు నుంచీ కొన్ని సమన్వయ సమస్యలున్నా ఆయన్ను వ్యతిరేకించే వర్గం వైకరి చూస్తే పెత్తనం చేసే అంశంలోనే పేచీలు తలెత్తుతున్నాయి. గతంలో ఎమ్మెల్యేగా బిఎన్.విజయ్‌కుమార్ పట్ల కూడా ఇదే తరహాలో పెత్తనం చేసే వర్గం వ్యవహరించింది. ఇక్కడా తిరిగి సుధాకర్‌బాబుకు టిక్కెట్టు విషయంపై స్పష్టత లేదు. మరోవైపు ఇన్‌ఛార్జి మంత్రి మేరుగు నాగార్జున కూడా ఇక్కడ పోటీచేసే యోచనలో ఉన్నట్లు ప్రచారం ఉంది. పలువురు నేతలు ఇక్కడ టిక్కెట్టు కోసం ప్రయత్నాల్లో ఉన్నారు. కొండపి నియోజకవర్గంలో వర్గపోరు తీవ్రంగా ఉంది. పార్టీలోనే రెండు, మూడు గ్రూపులుగా నేతలు చీలిపోయారు. గతంలో ఇన్‌చార్జిగా ఉన్న డాక్టర్ వెంకయ్య వెంట పలువురు నేతలున్నారు. అందులో కీలకమైన నేతలు కూడా ఉన్నారు. ప్రస్తుత ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు వెంట కొందరు నేతలున్నారు. ఇద్దరి మధ్య విభేదాలతో పాటు మండలాల్లోనూ ద్వితీయశ్రేణి నేతలు కూడా రెండు గ్రూపులుగా చీలిపోయారు. వారికి కలపడం ఇపుడు పార్టీకే పెద్ద సవాలుగా మారింది. ఇదే తీరున కొనసాగితే కొండపి స్థానాన్ని తిరిగి తెలుగుదేశం చేతిలో పెట్టడం ఖాయమనే చర్చ సాగుతోంది. ఇక్కడా వర్గపోరుతో టిక్కెట్టుపై స్పష్టత లేదు. మరోవైపు వలస నేతలు కూడా ఇక్కడే దృష్టి సారించారు. గతంలో పోటీచేసి ఓడిపోయిన జూపూడి ప్రభాకర్‌రావు కూడా తిరిగి టిక్కెట్టు కోసం ప్రయత్నాల్లో ఉన్నారు. జిల్లాలో కలెక్టర్‌గా పనిచేసిన విజయ్‌కుమార్ కూడా జిల్లాలో ఏదో ఒక స్థానం నుంచి ఎమ్మెల్యేగా పోటీచేయాలనే ఆలోచనలో ఉన్నారు. మూడు స్థానాల్లోనూ సందిగ్ధం కొనసాగుతోంది. స్థానాల మార్పులపైనే అధిష్టానం దృష్టి సారించినట్లు సమాచారం.

మహిళలను గౌరవించని వారు చరిత్రహీనులుగా మిగిలిపోతారు..

(మొదటిపేజీ తరువాయి)

ఉమారెడ్డి వెంకటేశ్వర్లు, శాసనసభ్యులు కోన రఘుపతితో కలిసి రోజా ఆవిష్కరించారు. అక్కడ నూతనంగా నిర్మించిన లక్ష్మీసమేత వెంకటేశ్వర స్వామి ఆధ్యాత్మిక క్షేత్రంలో రోజా ప్రత్యేక పూజలు చేశారు. కొండుబొట్లవారిపాలెం చేరుకున్న మంత్రి రోజాకు గ్రామస్తుల ఘనస్వాగతంతో పాటు సంప్రదాయబద్ధంగా ఆలయమర్యాదలతో పూర్ణకుంభంతో మంత్రి రోజాకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రోజా మాట్లాడుతూ టీటీడీ ద్వారా రాష్ట్రంలో 1800 ఆధ్యాత్మిక క్షేత్రాలను ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. ప్రధానంగా పేదరికంతో బాధపడుతున్న అర్చకుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు వారి వేతనాలను పెంచిందన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ పార్లమెంటులో ఇటీవల చట్టం చేశారు. నాలుగేళ్ల ముందుగానే ముఖ్యమంత్రి రాష్ట్రంలో మహిళలకు అధికశాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు తమకు జన్మనిచ్చిన మాతమూర్తి కోరికను తీర్చడానికి దిగ్విజయంగా దేవస్థానాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అన్ని సదుపాయాలతో తమ స్వగ్రామమైన కొండుభొట్లవారిపాలెంలో ఆధ్యాత్మిక క్షేత్రాన్ని నిర్మించినట్లు శాసనమండలి చీఫ్ విప్ ఉమారెడ్డి వెంకటేశ్వర్లు చెప్పారు. అతి తక్కువ కాలంలో అత్యంత సుందరంగా సందర్శకులను ఆకర్షించే విధంగా గ్రామంలో ఆధ్యాత్మిక క్షేత్ర నిర్మాణానికి ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అధిక ప్రాధాన్యత ఇవ్వడం సంతోషదాయకమని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. దీనికి తోడు ఇక్కడ పూల సోయగాల పరిమళాలు విరజిమ్మే విధంగా స్మృతి వనంలో రక రకాల పూల మొక్కలు నాటి పెంచడం ఎంతో శోభనిస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, ఆర్డిఓ జి.రవీందర్, డీఈవో పీ.వీ.రామారావు, పర్యాటక శాఖ అధికారి శ్రీనివాసరావు, మత్స్య శాఖ అధికారి పి.సురేష్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE VII ADDL.DIST.JUDGE::VIJAYAWADA
A.S.NO: 161 /2015

Between:
A.P. Capital Region Development Authority (CRDA), (Formerly known as VGTM UDA) Rep.by its Commissioner, Vijayawada ....Appellant
And
V.Lakshmi & Others ....Respondents

To,
R-3: E.ALIVELU MANGA TAYARU, W/o. Late Bharadwaja, R/o.Door No: 7-5-99, Mangamuru Donka, Ongole, Prakasam Dist.

పై నెంబరు అప్పీలు దావాలో 3వ రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టు వారు మీకు Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:31-10-2023న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:31-10-2023

పసుపులేటి నరసింహ రావు,
అప్పీలెంట్ తరపు అడ్వకేటు,
13/2 అరండల్ పేట. సెల్: 9848334346

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P.No. 1/2023
O.S.No. 15/2019

గనిపినేని హనుమంతరావు ...DHR
వర్సెస్
గనిపినేని వెంకటేశ్వర్లు ...JDR

నోటీసు

టు,
గనిపినేని వెంకటేశ్వర్లు, S/o. **శేషయ్య,** సంతోష్ నగర్, కలికివాయి గ్రామం, శింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా.

పై తెలిపిన DHR మీ మీద సదరు EP అమౌంట్ వసూలు నిమిత్తం మీ మీద పై నెంబరు EP ని దాఖలు చేసినందున సదరు పిటిషన్ పరిహారం కోసం మీ అభ్యంతరములు ఏమైనా ఉన్న యెడల మీరు స్వయంగా కాని, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందు లాయరు ద్వారా కాని సదరు పిటిషన్ ప్రత్యుత్తరములు చెప్పలందులకుగాను **తేది: 16-10-2023కి** పిటిషన్ వాయిదా వేయబడి ఉన్నది. కావున పై తేదీన **ఉదయం 10:30 ని॥లకు** పై కోర్టు వారి యెదుట హాజరై మీ సంజాయిషీ వ్రాతపూర్వకంగా తెలుపుకొనవలసినదిగా మిమ్మల్ని ఆదేశంచడమైనది. పై తేదీయందు మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడును.

వాయిదా : 16-10-2023

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
శ్రీ టి. గోపాలకృష్ణమూర్తి
DHR తరపు లాయరు

మృత్యువులోనూ వీడని బంధం

(మొదటిపేజీ తరువాయి)

చేరుకున్నారు. సిబ్బంది సాయంతో కారు డోర్లు పగలగొట్టి లోపల ఇరుక్కుపోయిన బ్రహ్మారెడ్డి, మల్లికార్జునరెడ్డిలను పరిశీలించగా అప్పటికే వారు మృతి చెందినట్లు గుర్తించారు. అర్ధరాత్రి వేళ జాతీయరహదారిపై ప్రమాదం చోటు చేసుకోవడంతో ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. కారులో ఇరుక్కుపోయిన మృతదేహాలను బయటకు తీయడంలో ఎస్ఐ కమలాకర్ కృషిని పలువురు అభినందించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మృతదేహాలకు పోస్ట్‌మార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తల్లడిల్లిన కుటుంబసభ్యులు : గంటలో ఇంటికి వస్తామని కుటుంబసభ్యులకు ఫోన్‌లో చెప్పిన మల్లికార్జునరెడ్డి, బ్రహ్మారెడ్డి రోడ్డుప్రమాదంలో మృతిచెందడంతో ఇరువురి కుటుంబసభ్యులు తల్లడిల్లిపోయారు. గుంటూరు నుంచి బంధువులు, స్నేహితులు మార్టూరు ప్రభుత్వ వైద్యశాల వద్దకు చేరుకొని విలపించిన తీరు పలువురిని కలిచివేసింది.

ఎంపిపి రాజీనామా

ప్రజాశక్తి-పుల్లలచెరువు

పుల్లలచెరువు ఎంపిపి మందా లాజరు వ్యక్తిగత కారణాలతో తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం ఆయన ఒంగోలులోని జడ్పి సీఈవో జాలిరెడ్డిని కలిసి రాజీనామా పత్రాన్ని అందజేశారు. దీంతో మందా లాజరు రాజీనామాను ఆమోదించినట్లు అధికారుల ద్వారా తెలిసింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

బైక్‌ని లారీ ఢీకొన్న ప్రమాదంలో మండల పరిధిలోని ద్రోణాదుల గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందిన ఘటన చిలకలూరిపేట సమీపంలోని తిమ్మాపురం గ్రామం వద్ద శనివారం చోటుచేసుకుంది. ఎడ్లపాడు ఎస్ఐ సురేష్, మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం.. ద్రోణాదుల గ్రామానికి చెందిన సిరికొండ వెంకటేష్ (32) వ్యక్తిగత పనుల మీద మంగళగిరి వెళ్లి తిరిగి ద్రోణాదుల గ్రామానికి వస్తుండగా తిమ్మాపురం వద్ద ప్రమాదాలు జరగకుండా పోలీసులు ఏర్పాటుచేసిన స్టాపర్ బోర్డులను గుర్తించక వాటిని ఢీకొట్టి రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో వెనుకగా వస్తున్న లారీ వెంకటేష్ మీదుగా దూసుకుపోవటంతో తీవ్రంగా గాయపడ్డాడు. హైవే అంబులెన్స్ లో గుంటూరు సర్వజన సమగ్ర ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. కేసు నమోదు చేసిన ఎడ్లపాడు పోలీసులు మృతదేహానికి గుంటూరు వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

సిరికొండ వెంకటేష్

కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ కోటేశ్వరరావు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-మార్కాపురం

వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రమాదాల నివారణకు సహకరించాలని మార్కాపురం పట్టణ ఎస్ఐ పి.కోటేశ్వరరావు కోరారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్ నిర్వహించారు. హెల్మెట్ తప్పని సరిగా వాడాలన్నారు. అతి వేగం పనికి రాదన్నారు. వాహనానికి సంబందించిన అన్ని రకాల పత్రాలు వినియోగంలో ఉండాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదాలు నివారించేందుకు అందరూ సహకరించాలని కోరారు. కౌన్సిలింగ్‌లో ట్రాఫిక్ ఎస్ఐ కష్ణుడు, హెడ్ కానిస్టేబుల్ అల్లావుద్దీన్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

ఊళ్లకు వెళ్లేవారు సమాచారమిచ్చి వెళ్లాలి

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండల ప్రజలు దసరా పండుగ సందర్భంగా స్వగ్రామాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారు తప్పకుండా స్థానిక సచివాలయం, పోలీస్ స్టేషన్‌లో తమ సమచారం తెలియజేసి వెళ్ళాలని గిద్దలూరు ఎస్ఐ వెలగ మహేష్ తెలిపారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లు లక్ష్యంగా చేసుకుని దొంగలు దొంగతనాలు చేసే అవకాశాలు ఉన్నాయని ఎస్సై హెచ్చరించారు. గతంలో జరిగిన దొంగతనాలు ఘటనలు ఉన్నాయని, తరచూ పండుగల సమయంలో ఊరెళ్లి తిరిగి వచ్చాక దొంగతనం ఫిర్యాదులు అధికంగా ఉంటున్నాయని అన్నారు. కనుక ఇలాంటి పరిస్థితులు ఎదురవకుండా ముందుగానే పటిష్ఠమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలు సహకరించాలని ఎస్ఐ తెలిపారు. **రాచర్ల :** దసరా పండుగ సందర్భంగా ఇతర ప్రాంతాలకు వెల్లువారు తమ సచివాలయం లేదా పోలీస్ స్టేషన్లో తగు సమాచారం ఇవ్వవలసిందిగా రాచర్ల ఎస్సై జి.కృష్ణ పావని మండల ప్రజలను కోరారు. దొంగతనాలు అరికట్టుటకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎస్ఐ వెలగ మహేష్

కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్న కమిషనర్ ఎ భానుప్రతాప్

క్రీడలతో మానసిక ఉత్తేజం

ప్రజాశక్తి - బాపట్ల

క్రీడలు మనసుకు, శరీరానికి ఉల్లాసాన్ని, ఉత్తేజాన్ని కలిగిస్తాయని మున్సిపల్ కమిషనర్ ఎ భాను ప్రతాప్ అన్నారు. వడ్లమూడి సూర్యనారాయణ స్మారక కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో ఓపెన్ కబడి టోర్నమెంటును మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో ఆయన శనివారం ప్రారంభించారు. క్రీడల్లో అత్యంత ప్రతిభ కనబరిచి మునిసిపల్ హై స్కూల్ పేరును క్రీడారంగంలో అగ్రగామిగా నిలపాలని అన్నారు. 20కబడ్డీ టీంలు పాల్గొన్నాయని పాఠశాల పిఈటి కత్తి శ్రీనివాసరావు తెలిపారు. కబడ్డీ క్రీడలకు న్యాయ నిర్ణయతలుగా పిఈటి కత్తి శ్రీనివాసరావు, కె తిరుపతిరావు, జి రాధాకృష్ణ, పి శైలజ వ్యవహరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు తిరుమలశెట్టి సాంబశివరావు, పూల నాగేశ్వరరావు, ఊసా రాంబాబు, మామిడాల భార్గవ్, పాలగంజి సుబ్బారావు, విస్తర్ల విజ్ఞాన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రపంచశాంతి వర్ధిల్లాలి

కెవివి కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కోట వెంకటేశ్వరరెడ్డి

జెవివి కరపత్రాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - బాపట్ల

ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, ఇజ్రాయిల్ – పాలస్తీనా యుద్ధం ఆపాలి అంటూ 75ఏళ్ల పాలస్తీనా ఇజ్రాయెల్ సమస్యకు ఐక్యరాజ్య సమితి శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతూ జన విజ్ఞాన వేదిక సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వర్ రెడ్డి కోరారు. శ్రీరామ్ బిల్డింగ్స్ లో జెవివి సమావేశం శనివారం నిర్వహించారు. వెంటనే హమాస్ ఇజ్రాయిల్ దళాల శాంతి చర్చలకు మార్గం చూపాలని కోరారు. అమాయక పౌరులను హతమార్చటం ఇరువైపులా ఆపివేయాలని కోరారు. ఇజ్రాయెల్ పాలస్తీల యుద్ధం ప్రపంచ స్థాయి ఉద్రిక్తతలకు దారి తీయకుండా భారత్ సహా ప్రపంచ దేశాలు విజ్ఞత పాటించాలని అన్నారు. సామ్రాజ్యవాదం నశించాలన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి కోరుతూ కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో అమలాపురం వెంకటేశ్వరరావు, చింత కిరణ్ కుమార్, షేక్ సుభాని, నాగవరపు ప్రసాదు, ఎం వీరనారాయణ, బి చినబాబు పాల్గొన్నారు.

నేడు యువ కవి సమ్మేళనం

ప్రజాశక్తి - బాపట్ల

రచయితల సంఘం బాపట్ల జిల్లా కమిటి ఆధ్వర్యంలో వ్యక్తికి బహువచనం శక్తి – శ్రీశ్రీ అనే అంశంపై పట్టణంలోని భావపురి విద్యాసంస్థల ఆవరణలో ఆదివారం యువకవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు భావపురి రచయితల సంఘం ప్రకటనలో పేర్కొన్నారు. రచయితల సంఘం లక్ష్య సాధనవైపు పయనిస్తూ యువ తరం కవులకు అక్షరాశ్రమమం కావాలని, సృజనాత్మకతకు శబ్దార్థ సంహిత సాహితీ వేదికపై సముచిత స్థానం కల్పించాలనే లక్ష్యంతో యువ కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలుగు బాషపై నేటి యువతకు ఆసక్తి పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. తెలుగు బాషా మాధుర్యం, భావోద్వేగం ఇతర ఏ భాషల్లో ఉండదని తెలిపారు. అలాంటి తెలుగు కవిత్వాన్ని ఈ తరం యువతకు ఆసక్తి కల్పించేందుకే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సమ్మేళనానికి గూడంశెట్టి వెంకటేశ్వర్లు (జివి) అధ్యక్షత వహిస్తారని తెలిపారు. సమ్మేళనానికి యు వరలక్ష్మి, బత్తుల బ్రహ్మారెడ్డి, వడలి రాధాకృష్ణ, వంగర శ్రీధర్, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, భాగి కృష్ణమూర్తి, సజ్జా వెంకటేశ్వర్లు హాజరవుతారని పేర్కొన్నారు.

విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ధర్నా

గడియార స్తంభం సెంటర్లో విద్యుత్ బిల్లులు దగ్ధం

ప్రజాశక్తి - చీరాల

పెంచిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకంగా సిపిఎం, సమజ్‌వాదీ పార్టీ, దళిత బహుజన రాజ్యం పార్టీ, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గడియార స్తంభం వద్ద శనివారం నిరసన ధర్నా నిర్వహించారు. విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్ బిల్లులు చూస్తే షాక్ కొట్టే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణల బిల్లుని రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారని అన్నారు. అందులో భాగంగానే విద్యుత్ స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన ముందుకు తీసుకొచ్చి ఆదాని కంపెనీతో ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. మీటర్ల తయారీ భారాన్ని కూడా వినియోగదారులపై మోపుతున్నారని అన్నారు. 2014నుంచి 2019వరకు వాడుకున్న విద్యుత్‌కు సర్దుబాటు చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో ఇప్పుడు ప్రజలపై అదనపు బిల్లులను రుద్ది వసూలు చేస్తున్నారని అన్నారు. ఇది చట్టవిరుద్ధం అన్నారు. ఒకవైపు అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలకు రోజురోజుకి ఆకాశాన్ని అంటుతుంటే ధరలను అదుపు చేయలేని ప్రభుత్వాలు దొడ్డిదారిన విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గపు చర్యని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జింగ్ తగ్గించాలని డిమాండ్ చేశారు. ట్రూఅప్ చార్జీలు పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలందరి భాగస్వామ్యంతో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పెరిగిన వ్యక్తి బిల్లులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి నలతోటి బాబురావు, పి కొండయ్య, డి నార్పరెడ్డి, ఐవి ప్రసాదరావు, ఎం సత్యమూర్తి, కె రాజాలు, సమజ్ వాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ బాబు, బహుజన రాజ్యం పార్టీ నాయకులు ఎస్‌కె జిలాని పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై చీరాలలో నిరసన ర్యాలి

చిన్నగంజాం : స్థానిక సోపిరాల గేటు సెంటర్లో కరెంట్ చార్జీల బారాలకు నిరసనగా సిపిఎం ఆధ్వర్యంలో శనివారం సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా సిపిఎం ఇంకొల్లు, పర్చూరు ప్రాంతీయ కమిటి కన్వీనర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కరెంటు ఛార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చిన జగన్ అధికారానికి వచ్చిన తర్వాత ఈ నాలుగేళ్లలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారని అన్నారు. ట్రూప్ అప్ ఛార్జీల పేరుతో ఎప్పుడో వాడుకొని విద్యుత్ బిల్లలు చెల్లించిన వాటికి ఇప్పుడు మళ్లీ బిల్లులు వసూలు చేయడం ప్రజలను దోపిడీ చేయడమేనని అన్నారు. ప్రజలపై మోపుతున్న అధిక ధరల బారాలపై ప్రజాభిప్రాయ సేకరణ చేస్తున్నట్లు తెలిపారు.

చిన్నగంజాంలో సంతకాలు సేకరిస్తున్న సిపిఎం నేతలు

ఘనంగా పాలేటి మరణ దిన వేడుకలు

కేక్ కటింగ్ చేసిన మాజీ మంత్రి పాలేటి

ప్రజాశక్తి - చీరాల

మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు తమ మరణ దిన వేడుకలను శనివారం నిర్వహించారు. తాను 1959లో జన్మించానని తెలిపారు. తన తాత 77సంవత్సరాలు, తన తండ్రి 71సంవత్సరాలు జీవించారని తెలిపారు. తాను 75సంవత్సరాలు జీవించగలనని అంచనా వేసుకున్నారు. ఆ ప్రకారం ఇప్పటికి తాను 64సంవత్సరాలు జీవించారనని ఇంకనూ 11సంవత్సరాలు జీవించి ఉండగలనని తెలిపారు. ఆ ప్రకారం తన 11వ మరణ దినోత్సవ వేడుకలను తానే స్థానిక టిడిపి కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలలో హిందు, ముస్లిం, క్రిస్టియన్ మత బోధకుల మధ్య ఆయన తన డెత్ డే కేకును తానే కట్ చేశారు. పలువురు ఆత్మీయులు డెత్ డే శుభాకాంక్షలు తెలిపారు. తాను బ్రతికి ఉన్న దినములన్ని ప్రేమానురాగాలతో అందరితో ఆత్మీయంగా ఉంటూ ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఏటా తన మరణదిన వేడుకలు నిర్వహిస్తానని అన్నారు. వచ్చే ఏడాది 10వమరణ దిన వేడుకలు జరుపుకోనున్నట్లు తెలిపారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు, బైబిల్ ద్వారా జీసస్, మహమ్మద్ ప్రవక్త, గౌతమ బుద్ధుడు సమాజానికి సూచించిన శాంతి సందేశం ప్రకారం మనిషి జీవించి ఉన్నంత కాలం మాత్రమే బంధాలు, బాంధవ్యాలు, బాధ్యతలు ఉంటాయని అన్నారు. ప్రతి మనిషి తాను ఎంతకాలం జీవించి ఉండగలడో ఒక అంచనాకు రాగలిగితే తోటి వారికి సహాయపడగలిగిన మంచి ఏమి చేయాలనే దాని గురించి ఆలోచిస్తారని అన్నారు. అలాంటి చైతన్యాన్ని కలిగించడం కోసమే తాను మరణ దిన వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం ఆత్మీయులు అందరికీ తేనేటి విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్వమత ప్రార్థనలు చేశారు. అన్నీ మత గ్రంథాల శాంతి సందేశాలను వినిపించారు.

డాక్టర్ పాలేటి రామారావుకు కేక్ తినిపిస్తున్న మతపెద్దలు

డాక్టర్ బిఆర్ అంబేద్కర్, గౌతమ బుద్ధుని చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న నేతలు

బౌద్ధ స్తూపం వద్ద దీక్ష

ప్రజాశక్తి - భట్టిప్రోలు

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ బౌద్ధ మతాన్ని స్వీకరించి 67ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక బౌద్ధ స్తూపం ఆవరణలో దమ్మా దీక్షను శనివారం ఘనంగా నిర్వహించారు. బుద్ధిష్టు సొసైటీ ఆఫ్ ఇండియా బాపట్ల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు దారం సాంబశివరావు అధ్యక్షత వహించారు. ఉపాధ్యక్షులు కెకె బోధి బుద్ధ మంధనం పంచశీల సూత్రాల గురించి వివరించారు. దేశంలో సర్వమత సమానత్వం, సాంఘిక దురాచారాలు రూపుమాపటానికి బౌద్ధమతం ఒకటే మార్గమని నమ్మిన అంబేద్కర్ 1956అక్టోబర్ 14న సుమారు 6లక్షల మందితో ఆనాడు బౌద్ధ మతాన్ని స్వీకరించారని వక్తలు గుర్తు చేశారు. గ్రామ సర్పంచ్ ద్వారా రవికిరణ్మయి మాట్లాడుతూ క్రీస్తుపూర్వం మూడు శతాబ్దాల క్రితం భట్టిప్రోలులో నిర్మితమైన బౌద్ధ స్తూపం అత్యంత ప్రాచీనమైనదని అన్నారు. దీనిని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిస్తే ప్రపంచ పర్యాటక కేంద్రంగా విరాజ్యులుతుందని అన్నారు. 45అడుగుల బుద్ధుని విగ్రహానికి కూడా ఇక్కడ నిర్మించాల్సి ఉందని అన్నారు. అందుకు ప్రభుత్వం నుండి తీసుకోవలసిన చర్యలపై సమీక్షిస్తామని అన్నారు. కార్యక్రమంలో బుద్ధిష్టు సొసైటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎంట్రపాటి అశోక్ కుమార్, బిఎస్ఐ గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు అందే శ్యామ్, జై భీమ్ భారత పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు దొవా రమేష్ రాంజీ, చెన్నయ్య, పేర్ల మోజేష్, గుండాల సునీల్, చెరుకూరి లక్ష్మణరావు, జడ రవీంద్ర, పి నాగేశ్వరరావు, దాసరి వెంకటేశ్వరరావు, గుమ్మడి ప్రకాష్, నంబూరు కార్తీక్ పాల్గొన్నారు.

దసరాకి ఊరెళ్లేవారు జాగ్రత్త

ప్రజాశక్తి - పర్చూరు

ఎస్ఐ ప్రసాద్

దసరా పండుగ సందర్భంగా ఎస్సై ప్రసాద్ మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా మంచి సూచనలు, సలహాలు ఇచ్చారు. పండుగలకు ఊరెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లు లక్ష్యం గా దొంగలు రెచ్చిపోయే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. పండుగలకు తాళాలు వేసి సొంతూరికి వెళ్లిన వారి ఇళ్లలో దొంగలు దోచుకుపోయే అవకాశం లేకుండా ముందుగానే బంగారం, డబ్బు వంటి విలువైన వస్తువులను బ్యాంకు లాఖరులో గాని, ఏ విధంగానైనా సరే భద్రపరుచుకోవాలని సూచించారు. అలాగే పండుగ సందర్భంగా ఎక్కడైనా సరే కోడిపందాలు, జూదం, పేకాట మొదలుగునవి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రయాణాల్లో అతివేగం ప్రమాదానికి దారితీస్తుందని అన్నారు. ఒక్కక్షణం ఆలోచించి నెమ్మదిస్తే ఇంట్లో పండుగ వాతావరణం ఉంటుందని, అతివేగం విషాదాన్ని నింపుతుందని హెచ్చరించారు.

బాలిక వైద్యానికి ఆర్థిక సాయం

ప్రజశక్తి - చీరాల

పేదలకు అండగా వారికి సాయం చేయడంలో పద్మ భాస్కర్ ఫౌండేషన్ అన్ని వేళల ముందు ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ ఘంటా అనిల్ కుమార్ అన్నారు. 11ఏళ్ల చిన్నారి చంద్ర ప్రవళిక ప్రాణాపాయ స్థితిలో ఉండి గుంటూరు ప్రభుత్వం హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా ఆ చిన్నారి కుటుంబ ఆర్థిక ఇబ్బందులను గుర్తించి హాస్పిటల్ వైద్యానికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. చిన్నారి ప్రవల్లికా ఆరోగ్యంగా కోలుకోవాలని కోరారు. ఆ కుటుంబానికి సాయం అందించటం ఆనందంగా ఉందని అన్నారు. సమాజ సేవలో యువత తమ వంతు బాధ్యతగా ఉంటూ ఆపదలో ఉన్న వారికి చేయూత అందించాలని కోరారు.

బాలికకు ఆర్థిక సహాయం చేస్తున్న అనిల్

మాట్లాడుతున్న రఘురాం

జగజ్జీవన్‌రామ్ ఆడిటోరియం స్థలాన్ని కాపాడాలి

కెవిపిఎస్ జిల్లా నేతల డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలోని బాబూ జగజ్జీవన్ రామ్ ఆడిటోరియానికి కేటాయించిన స్థలాన్ని కాపాడాలని కుల వివక్ష వ్యతిరేక పోరాటం సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో శనివారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో కెవిపిఎస్ నాయకులు మాట్లాడుతూ గతంలో ఒంగోలు నగరం మామిడిపాలెం సర్వే నెంబర్ 82/1బి 20 సెంట్లు స్థలం కేటాయించారని, నేడు ఆ స్థలాన్ని కొద్దిమంది భూ ఆక్రమణదారులు కాజేయాలని చూస్తున్నట్లు కథనాలు వస్తున్నాయన్నారు. వాటిపై ప్రభుత్వం వెంటనే స్పందించి డాక్టర్ బాబూ జగజ్జీవన్‌రామ్ ఆడిటోరియం స్థలాన్ని కాపాడి, భూ ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దళితులు, గిరిజనులు అభివృద్ధి కోసం కేటాయించిన స్థలాలపై భూఆక్రమణదారులు డేగ కన్ను వేస్తూ దళితుల అభివృద్ధికి అడ్డుపడుతున్నారని, ఇది ఏమాత్రం సరైనది కాదని తెలియజేశారు. వెంటనే డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ ఆడిటోరియంకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి తక్షణమే శంకుస్థాపన చేసి భవన నిర్మాణాన్ని చేపట్టాలని వారు కోరారు. లేకపోతే దళితులను ఐక్యం చేసి బాబూజగజ్జీవన్‌రామ్ ఆడిటోరియం కోసం ప్రత్యక్ష కార్యచరణ చేపడతామని వారు తెలియజేశారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రఘురామ్, జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, అట్లూరి రాఘవులు వేశపోగు మోజేష్ పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలి

ప్రజాశక్తి-కనిగిరి

వికలాంగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని శ్రీ సాయికృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దోసపాటి నరసయ్య డిమాండ్ చేశారు. కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని గూగుల్ కంప్యూటర్ ఆవరణలో సంఘం కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మన రాష్ట్రంలో వికలాంగులకు ఉపాధి లేక, వారి సమస్యను తీర్చే నాథుడే లేక మానసికంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఎంతోమంది దివ్యాంగులు డిగ్రీ, పీజీ, పీ.హెచ్.డి చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు లేక ఉద్యోగం కోసం ఎదురుచూస్తూ నిరాశకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగులపై దృష్టి సాధించి ఐదు శాతం రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాల్లో, పథకాలలో అవకాశాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సమస్థ జనరల్ సెక్రెటరీ రెడ్డి సంధ్య, కనిగిరి మండల దివ్యాంగుల అధ్యక్షులు పాలూరి వెంకటేశ్వర్లు, సెక్రెటరీ ఇండ్ల రమణయ్య, ఉపాధ్యక్షులు ఇంద్ర కంటి దేవ సహాయం పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడికి మెరుగైన వైద్యం అందించాలి

తెలుగు మహిళ కార్యదర్శి మండువ లావణ్య

లావణ్య

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో డీ హైడ్రేషన్, చర్మ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మెరుగైన వైద్యం అందించాలని ఒంగోలు పార్లమెంట్ తెలుగు మహిళ కార్యదర్శి మండువ లావణ్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పాలకులు అవినీతిపరులైతే నీతిమంతులు జైళ్లలో ఉంటారనే పెద్దల మాటలను జగన్ రెడ్డి ప్రభుత్వం నిజం చేస్తోందన్నారు. 45 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి దేశ విదేశాలలో పేరు ప్రఖ్యాతులు కలిగిన ఒక జాతీయ నాయకుడిని ఏమాత్రం ఆధారాలు లేని ఒక తప్పుడు కేసులో ఇరికించి గత 35 రోజులుగా జైలులో ఉంచి సైకో జగన్ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు అతి దగ్గరలోనే ఉన్నాయన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి: ఎస్ఐ

ప్రజాశక్తి-మార్కాపురం

వాహన చోదకులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ప్రమాదాల నివారణకు సహకరించాలని మార్కాపురం పట్టణ ఎస్ఐ పి.కోటేశ్వరరావు కోరారు. శనివారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనలపై కౌన్సిలింగ్ నిర్వహించారు. హెల్మెట్ తప్పని సరిగా వాడాలన్నారు. అతి వేగం పనికి రాదన్నారు. వాహనానికి సంబందించిన అన్ని రకాల పత్రాలు వినియోగంలో ఉండాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారి పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమా దాలు నివారించేందుకు అందరూ సహకరిం చాలని కోరారు. కౌన్సిలింగ్‌లో ట్రాఫిక్ ఎస్ఐ కష్ణుడు, హెడ్ కానిస్టేబుల్ అల్లావుద్దీన్, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

కొనకనమిట్ల: తాళాలు వేసి ఉన్న ఇళ్లు లక్ష్యంగా దొంగలు రెచ్చిపోయే అవకాశం ఉంటుందని ఎస్ఐ బ్రహ్మానాయుడు హెచ్చరించారు. పండుగలకు తాళాలు వేసి సొంతూరికి వెళ్లిన వారి ఇళ్లలో దొంగలు దోచుకుపోయే అవకాశం లేకుండా ముందుగానే తమ యొక్క విలువైన వస్తువులని బ్యాంకు లాఖరులో గానీ మరియు ఏ విధంగానైనా సరే భద్రపరుచుకోవాలని తెలిపారు. పండుగ సందర్భంగా ఎవరైనా కోడిపందేలు, జూదం, పేకాట నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవన్నారు.

రామతీర్థం రిజర్వాయర్‌లోకి సాగర్ జలాలు

ప్రజాశక్తి-చీమకుర్తి

రామతీర్థం రిజర్వాయర్‌లోకి సాగర్ జలాలు ప్రవేశించాయి. శనివారం దర్శి బ్రాంచి కాలువ నుంచి 1200 కూసెక్కుల నీరు ఒంగోలు బ్రాంచి కాలువలోకి వదిలారు. మధ్యాహ్నం సమయానికి రామతీర్థం రిజర్వాయర్‌లోకి 1000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. గత నెల రోజులుగా రామతీర్థం రిజర్వాయర్ నుంచి నీటి విడుదలను ఆపేశారు. రిజర్వాయర్‌లో 85.35 మీటర్ల నీరు ఉండాల్సి ఉండగా.. ప్రస్తుతం నీటిమట్టం 75.5 మీటర్లు ఉంది. డెడ్‌స్టోరేజికి నీటిమట్టం పడిపోయింది. తాగునీటి అవసరాల దృష్ట్యా ప్రభుత్వం సాగరు డ్యాం నుంచి గుంటూరు, ప్రకాశం జిల్లాలకు కలిపి ఐదు టిఎంసిల నీరు బుగ్గవాగుకు విడుదల చేసింది. ఈ నేపథ్యంలో అధికారులు తాగునీటి అవసరాల నిమిత్తం రెండు రోజుల క్రితం బుగ్గవాగు నుంచి నీటిని కిందికి వదిలారు. సాగరు నీటితో రామతీర్థం రిజర్వాయర్ నింపడానికి అధికారులు ప్రయత్నిస్తున్నారు. అయితే రామతీర్థం రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో నింపడానికి 1000 క్యూసెక్కుల నీటి వంతున 15 రోజులు నిరవధికంగా వదిలితేనే నిండుతుంది. రిజర్వాయర్‌లో 1.5 టిఎంసిల నీరు నిల్వ సామర్థ్యం ఉంది. డెడ్‌స్టోరేజికి అర టిఎంసి వదలాలి. బుగ్గవాగు నుంచి ప్రస్తుతం వస్తున్న నీరు గుంటూరు, ప్రకాశం జిల్లాలలకు కావడంతో గుంటూరు జిల్లా వారు ఎక్కువ నీరు వాడుకునే అవకాశముంది. ప్రస్తుతం వస్తున్న నీరు ఎప్పటి దాకా వస్తాయో చెప్పలేని పరిస్థితి.రామతీర్థం రిజర్వాయర్‌లోకి వచ్చే నీరును బట్టి ఒంగోలు సమ్మర్‌స్టోరేజిలు, మంచినీటి చెరువులు నింపే అవకాశముంది.

రిజర్వాయర్‌లోకి ప్రవేశిస్తున్న సాగరు జలాలు

ఈ ఏడాది మాగాణులకు నీరు లేనట్టేనా?

తీవ్ర వర్షాభావం దృష్ట్యా సాగరు డ్యాంలో నీరు తక్కువగా ఉన్నందున పంటల సాగుకు ప్రభుత్వం నీటిని వదలడం లేదు. మాగాణి సాగుకు నీరు వదులుతారేమోనని రైతులు ఆశతో ఎదురుచూస్తున్నారు. కనీసం ఆరుతడి పంటలకైనా నీరొదులుతారేమోనని ఆశపడ్డ రైతులకు నిరాశే మిగిలింది. చాలామంది రైతులు మిరప పంటను సాగు చేశారు. మరో వైపు పొగాకు నాట్లు కూడా ప్రారంభమయ్యాయి. వాటికి ఆరుతడి పెడదామన్నా నీరు లేని పరిస్థితి. వర్షాలు పడకపోవడం, సాగరు నీరు రాకపోవడం రైతులను నిరాశపరిచింది.

వినికిడి యంత్రం అందజేత

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని వాసేపల్లిపాడు గ్రామానికి చెందిన మట్టా నాగజ్యోతికి కొండపి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు ఆదేశాలతో శనివారం వినికిడి యంత్రాన్ని అందజేశారు. నాగజ్యోతి భర్త సునీల్ గత కొంతకాలంగా వినికిడి సమస్యతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచ్ నీలి సుబ్బారావు(పిచ్చయ్య) నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి వరికూటి అశోక్‌బాబు దష్టికి తీసుకెళ్లారు. స్పందించిన అశోక్‌బాబు నియోజకవర్గ సామాజిక సేవకులు మన్నం వెంకయ్యను పిలిపించి సమస్యను పరిష్కరించమని చెప్పారు. మన్నం వెంకయ్య జిల్లా అధికారులతో చర్చించి.. వెంటనే వినికిడి యంత్రాన్ని తెప్పించారు. శనివారం మండల వైసీపీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డితో కలిసి వారు గ్రామానికి వెళ్లి రాఘవరెడ్డి చేతుల మీదుగా నాగజ్యోతికి వినికిడి యంత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగజ్యోతి, సునీల్ కుటుంబ సభ్యులు వైసీపీ ఇంచార్జి వరికూటి అశోక్ బాబు, మల్లవరపు రాఘవరెడ్డి, మన్నం వెంకయ్యకు కతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నీలి సుబ్బారావు(పిచ్చయ్య) అనంతవరం సర్పంచ్ ఉప్పలపాటి శివరామ రాజు, నాయకులు కట్టా శ్రీను, శ్రీరాములు, కసుకుర్తి నవీన్ బాబు, చక్కా రాజేశ్వరరావు, కొమ్ము బుజ్జి, దోనెంపూడి కిరణ్, పసుమర్తి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక శాఖా గ్రంథాలయంలో విజయదశమి పండుగను పురస్కరించుకొని ఆదివారం నుండి ఈనెల 24వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు గ్రంథపాలకుడు గుమ్మడి వర్ధన రాజు తెలిపారు. ఆదివారం నుండి ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు గ్రంథాలయంలో చదవడం నాకిష్టం, వ్యాసరచన పోటీలు, విద్యార్థుల చేత కథలు చెప్పించడం, పాటలు పాడించడం లాంటి తదితర కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థుల్లోని సజనాత్మకతను వెలికి తీసేలా వారిని తీర్చిదిద్దనున్నట్లు వర్ధన రాజు పేర్కొన్నారు. గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ గ్రంథాలయాలకు అలవాటు చేయాలని వర్ధన రాజు ఈ సందర్భంగా గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.

ఒంగోలు వచ్చిన వైఎస్.విజయమ్మ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

బాలినేని ఇంటికి వచ్చిన వైఎస్.విజయమ్మ

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సతీమణి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తల్లి వైఎస్ విజయమ్మ శనివారం ఒంగోలు వచ్చారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లాయర్‌పేటలోని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి నివాసానికి వచ్చారు. అక్కడ ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి, ఆయన సతీమణి శచీదేవి, కుమారుడు ప్రణీత్‌రెడ్డిలు విజయమ్మకు ఘన స్వాగతం పలికారు. కొద్దిసేపు వారి నివాసంలో ఉన్న విజయమ్మ పలు విషయాలపై వారితో చర్చించారు. విజయమ్మకు స్వాగతం పలికిన వారిలో నగర మేయర్ గంగాడ సుజాత, పలువురు వైసిపి మహిళా విభాగం కార్యకర్తలు ఉన్నారు.

ఓటమి విజయానికి తొలి మెట్టు

రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ కర్రి రామారెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఓటమిని విజయానికి తొలిమెట్టుగా మలుచుకోవాలని రాష్ట్రపతి అవార్డు గ్రహీత డాక్టర్ కర్రి రామారెడ్డి తెలిపారు. స్థానిక స్పందన సమావేశమందిరంలో శనివారం శ్రీనివాస్ పర్యవేక్షణలో 'నిత్య జీవితంలో విజయ సాధన' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా సయ్యద్ ఇస్మాయిల్ వ్యవహరించారు. ఈ సందర్భంగా రామారెడ్డి మాట్లాడుతూ ప్రతి విషయంలోనూ సానుకూల దక్పథాన్ని అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలని, భావోద్వేగానికి గురికాకుండా స్థితప్రజ్ఞత కలిగి ఉండాలన్నారు. జిల్లా విద్యా శాఖాధికారి విఎస్ సుబ్బారావు మాట్లాడుతూ ఒక ఓటమితోనే జీవితం ఆగిపోదన్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎవరైతే రాష్ట్రస్థాయి ర్యాంకు సాధిస్తారో వారికి రూ.50 వేల బహుమతి ప్రకటించారన్నారు. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల జ్ఞాపకశక్తికి ఉపయోగపడే ప్రాణామాయాలను వివరించారు. కార్యక్రమంలో విద్యార్థినులు పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయంగా పనిచేయాలి: టిడిపి

ప్రజాశక్తి-మద్దిపాడు

ఇంటింటి ప్రచారంలో టిడిపి నేతలు

రానున్న ఎన్నికల్లో టిడిపి గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని టిడిపి మండల అధ్యక్షులు మండవ జయంత్‌బాబు అన్నారు. మండల పరిధిలోని ఘుడియపూడి కాలనీలో శనివారం రాత్రి 'వైసీపీని రాష్ట్రం నుండి తరిమికొట్టండి - బాబుతో నేను' ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జయంత్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును, ఈ దుర్మార్గమైన ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు గురించి గ్రామస్తులకు వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి పాటిబండ్ల అజయ్‌కుమార్, దేవబత్తిన ప్రసాదరావు, యూనిట్ ఇన్‌ఛార్జి ముళ్ళూరి మురళి, మల్లిపెద్ది బాలకష్ణ, మండవ గోపీచంద్, గ్రామపార్టీ అధ్యక్షులు చింతల శ్రీనివాసరావు, ఆర్ల రామాంజనేయులు, నాగన్నపాలెం సర్పంచ్ కాకర్ల విజయ్, రావి నరసింహారావు పాల్గొన్నారు.

సర్వే వర్క్‌షాపులో మెళుకువలు నేర్చుకుంటున్న విద్యార్థులు

ముగిసిన సర్వేయింగ్ వర్క్‌షాప్

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీ సివిల్ డిపార్ట్ మెంట్ 3వ సంవత్సరం విద్యార్థులకు సర్వేయింగ్ పై ఏడు రోజులగా జరుగుతున్న వర్క్ షాపు శనివారంతో విజయవంతంగా ముగిసినట్లు కళాశాల అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి తెలిపారు. బిటెక్ 3వ సంవత్సరం విద్యార్థులకు వర్క్ షాపు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మొయిద వేణుగోపాలరావు తెలిపారు. విజయవాడ యునిక్ సర్వే సొల్యుషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. సివిల్ ఇంజినీరింగ్ హెచ్‌ఒడి సిహెచ్ పవన్ కుమార్ మాట్లాడుతూ ఆధునిక సమాజ అవసరాలకు తగ్గట్లుగా విద్యార్థులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు. తద్వారా ఉన్నత ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. యునిక్ సర్వే సొల్యుషన్స్ తినిధి టి ప్రెమ్ బాబు సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు టోటల్ స్టేషన్, రివిట్ సాఫ్ట్వేర్ పై వగాహన కల్పించారు. ఆధునిక సర్వే యంత్రంలైన టోటల్ స్టేషన్ ద్వారా సర్వే చేసి రివిట్ సాఫ్ట్వేర్ ద్వారా ప్రయోగాలను విద్యార్థులచే నిర్వహించారు.

కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న సర్పంచి రామని ఆత్మారావు

వృద్ధులకు కళ్లజోళ్లు పంపిణీ

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని చిన్నగంజాం పంచాయతీ కార్యాలయంలో వృద్ధులకు సర్పంచ్ రాయిని ఆత్మరావు కళ్ళజోళ్ళను శనివారం పంపిణీ చేశారు. వృద్ధాప్యంలో తగిన శారీరక వ్యాయామం చేస్తూ ఆరోగ్యవంతంగా జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ఉచితంగా అందించిన కళ్ళజోళు ళ వినియోగించుకొని సేద తీరాలని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెరుకూరి సీతారామయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ సురేష్

'నో యాక్సిడెంట్ డే'పై అవగాహన

ప్రజాశక్తి - చిన్నగంజాం

ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పోలీలు శనివారం నో యాక్సిడెంట్ డే నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, వివిధ రకాల వాహన చోదకులకు ఎస్సై సురేష్ కౌన్సిలింగ్ ఇచ్చారు. డ్రైవింగ్ నిబంధనలు పాటిస్తే ఎటువంటి ప్రమాదం జరగవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

దసరా ఉత్సవాల పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - వేటపాలెం

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు దసరా ఉత్సవాల పుస్తకం శనివారం ఆవిష్కరించారు. దేవస్థానం అధ్యక్షులు ప్రతి ముత్తు కుమరన్ మాట్లాడుతూ శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దసరా నవరాత్రి మహెూత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేవస్థానం అధ్యక్షులు ఇంటి వద్ద నుండి కలశంతో ఆదివారం గ్రామోత్సవం నిర్వహిస్తారని, అక్కడి నుండి నేరుగా దేవస్థానంకు చేరుకొని కార్యక్రమాలకు అంకురార్పణ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వి మురళికృష్ణమూర్తి, వివి నాగ శ్రీనివాసరావు, బాలకృష్ణ, పొన్నూరు రమేష్ కుమార్, చుండూరి సురేష్, సుధీర్ పాల్గొన్నారు.

హైవే అధికారుల నిర్లక్ష్యం

◆ జాతీయ రహదారి వెంట మరుగుదొడ్లు కరువు ◆ ఇబ్బందులు పడుతున్న మహిళలు ◆ కనీసం సమాధానం చెప్పేవారే కరువు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

విశాలంగా జాతీయ రహదారి రూ.కోట్ల నిధులు వెచ్చించి నిర్మించారు. ఆ రోడ్డు పక్కన ప్రధానమైన పట్టణాలు, గ్రామాలు ఉన్నాయి. జాతీయ రహదారిపైకి వచ్చే ప్రయాణికులు వాహనాలు వచ్చే వరకు వేచి ఉండాలి. ప్రయాణికులకు అవసరాలు ఉంటాయన్న ధ్యాస జాతీయ రహదారి అదికారులకు కనీసం కలుగలేదు. స్థానిక పంచాయతీ పాలకులకు కనీస అవసరాలైన మరుగుదొడ్లు నిర్మించాలన్న ఆలోచన లేకపోవడంతో స్థానికులు, మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న మార్టూరుకు నిత్యం అనేక మంది రాక పోకలు సాగిస్తుంటారు. హై వే పై బస్సు దిగేవారు, ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు నిత్యం వందల సంఖ్యలో ఉన్నారు. బస్సు దిగిన వెంటనే మగవారు అయితే ఎలాగోలా తమ అవసరాలు తీర్చుకుంటారు. అదే మహిళలు అత్యవసర పరిస్థితుల్లో కాలకృత్యాలు తీర్చుకోవాలంటే మరో మహిళ అడ్డుగా నిలబడే దుస్థితి జాతీయ రహదారి వెంబడి నెలకొంది. కొద్దీ సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వ నిధులతో కోల్‌కతా నుండి చెన్నై వరకు జాతీయ రహదారి విస్తరించారు. అనేక మంది ఒంగోలు, గుంటూరు, బాపట్ల, అద్దంకి పట్టణాలకు మార్టూరు కేంద్రంగా గ్రామీణ ప్రజలు రాకపోకలు సాగిస్తారు. అటువంటి మార్టూరులో ఎక్స్ ప్రెస్ హై వే బ్రిడ్జికి ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్లను అప్పటి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ప్రయాణికుల అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడంతో తీవ్ర నిర్లక్ష్యం వహించారు. దీంతో మార్టూరు నుండి రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు

మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

ఎదుర్కొంటున్నారు. సర్వీసు రోడ్డుకు ఒక వైపున సైడు కాలువలు నిర్మించిన అధికారులు రెండో వైపున కాలువ సంగతి విస్మరించడంతో మురుగు నీరు పారే సౌకర్యంలేక చిన్నపాటి వర్షానికే మార్టూరు స్టేట్ బ్యాంకు సమీపంలోని పెద్దఖాన, కొణిదెన రోడ్డులోని చిన్న ఖాన వద్ద రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. వాటిని దాటాలంటే స్థానికుల పడే ఇబ్బందులు వర్ణణాతీతం. మురుగు నీరు పారుదల సౌకర్యం లేక ద్విచక్ర వాహనదారులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. ఈ సమస్యలపై సంప్రదించడానికి జాతీయ రహదారి అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన ప్రజలు నిత్యం దూరప్రాంతాలకు వెళ్లేందుకు నిత్యం మార్టూరు మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. బెంగళూర్, చెన్నై, కేరళ, హైదరాబాద్, రాజమండ్రి వంటి దూర ప్రాంతాల నుండి మార్టూరు వచ్చే ప్రయాణికులు అర్ధరాత్రో, వేకువజామునో బస్సు దిగి తెల్లవారే వరకు వేచి ఉండి తమ గ్రామాలకు వెళు తుంటారు. వేకువజామున మార్టూరులో బస్సు దిగిన ప్రయాణికుల్లో మహిళా ప్రయాణికులు కాల కృత్యాలు తీర్చుకోవాలంటే వారి అవస్థలు వర్ణనాతీతం. నిత్యం రద్దీగా ఉండే మార్టూరు కూడలిలో ఒక్క మరుగు దొడ్డి కూడా నిర్మింకపోవడం దారుణమని మహిళలు వాపోతున్నారు.

తడికలే ఆధారం : సర్వీస్ రోడ్డు మార్జిన్‌లో తోపుడు బండ్లపై ఎండ పడకుండా ఉండటానికి పండ్ల వ్యాపారులు ఉపయోగించే తడికలను రాత్రి వేళలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి గోడలకు నిలిపి ఉంచి ఇండ్లకు వెళ్తుంటారు. వేకువజామున బస్సు దిగిన మహిళా ప్రయాణికులు వాటిని అడ్డుగా పెట్టుకొని కాలకృత్యాలు తీర్చుకుంటున్నారంటే అధికారులు సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఉంది. రూ.వేల కోట్లు కుమ్మరించి జాతీయ రహదారి విస్తరించిన అధికారులకు ఈ మాత్రం ఆలోచన రాకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. మహిళల ఆత్మగౌరవానికి ప్రాధాన్యత ఇస్తామని ప్రకటనలు ఇచ్చే ప్రభుత్వాలు ఇలాంటి సున్నిత సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారుల అసమర్థతకు నిదర్శనం

మార్టూరు పెద్ద ఖానా ఎదురుగా ఉన్న కూరగాయల కొట్టుని వేకువజామున తీస్తాం. ఆ సమయంలో బస్సు దిగిన మహిళా ప్రయాణీకుల అవస్థలు దారుణంగా ఉంటున్నాయి. నిత్యం దూరప్రాంతాలకు రాక పోకలు సాగించే ప్రయాణికుల కోసం మార్టూరులో ఫ్లై ఓవర్ బ్రిడ్జికి రెండు వైపుల ఉన్న సర్వీస్ రోడ్డులో కనీసం రెండు మరుగు దొడ్లను నిర్మించలేకపోవడం అధికారుల అసమర్థతకు నిదర్శనంగా ప్రజలు చెబుతున్నారు.

మొఘల్ మౌలాలి,
కూరగాయల మార్కెట్

తహశీల్దారు ప్రభాకరరావుకు ఘన సన్మానం

ప్రజశక్తి - చీరాల

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో మానవ హక్కులకు రక్షణ కల్పించాలని కేర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు జాన్ కోరారు. స్థానిక ఎన్జీఒ భవన్‌లో ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం ఆధ్వర్యంలో అంబేద్కర్ బౌద్ధం స్వీకరణ, దాని ఆవశ్యకత అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ ప్రశంసాపత్రం పొందిన తహశీల్దారు జె ప్రభాకరరావును ఘనంగా సన్మానించారు. అంబేద్కర్ ఒక సామాజిక ఇంజనీర్ అని అన్నారు. ఆయన తనతో పాటు ఆరు లక్షల మందిని బౌద్ధంలోకి మార్చారని అన్నారు. అంబేద్కర్ అనుచరులే ఇప్పుడు 'నియో బుద్ధిస్టులు'గా గుర్తింపు పొందారని తెలిపారు. మహాయానం, హీనయానం శాఖల్లాగ వీరిది 'నవయానం' శాఖ అయ్యిందని తెలిపారు. బౌద్ధమే ఒక్కటే మానవీయ సమాజంగా తీర్చి దిద్దగలదనే అంబేద్కర్ బౌద్ధం స్వీకరించారని తెలిపారు. ఈ దేశ వాసులకు ఒక మంచి సందేశం, మంచి మార్గాన్ని చూపించానని ఎంతో ఆత్మ విశ్వాసంతో హుందాగా ప్రకటించారని అన్నారు. కార్యక్రమంలో దళిత మహాసభ నాయకులు నూకతోటి బాబురావు, గుమ్మడి రత్న ప్రకాష్, రమేష్ పాల్గొన్నారు.

తహశీల్దారు ప్రభాకరరావును సన్మానిస్తున్న దృశ్యం

మహిళా విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి - బాపట్ల

మహిళా విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమని డిఎస్పి టి వెంకటేశులు అన్నారు. క్రీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వాక్ ఫర్ ఫ్రీడం, స్వేచ్ఛ కోసం మౌన కాలినడక కార్యక్రమాన్ని స్థానిక మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు ఉన్నత విద్యనభ్యసించాలని అన్నారు. ఉద్యోగ, వ్యాపార, రాజకీయ, అన్ని రంగాల్లో ముందుకెళ్ళాలని అన్నారు. ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపిందని అన్నారు. ప్రధానంగా మానవ అక్రమ రవాణా నిరోధించేందుకు యువత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. మహిళలు, చిన్నారుల అక్రమ రవాణా అడ్డుకునేందుకు సమాచారం ఇవ్వాలన్నారు. అందుకు 1098, 181 హెల్ప్ లైన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. క్రీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు దేవరపల్లి డేవిడ్ రాజు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాపై దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ది మూమెంట్ ఇండియా ఏ-21 సంయుక్తంగా చేపడుతున్నట్లు తెలిపారు. వాక్ ఫర్ ఫ్రీడం అనే బృహత్తర కార్యక్రమాన్ని అన్ని జిల్లాల్లో ఏకకాలంలో నిర్వహిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పట్టణ సిఐ యు శ్రీనివాసులు, ఉమెన్స్ ఇంజనీరింగ్ కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కొమ్మినేని కృష్ణకుమారి, ప్రిన్సిపల్ జి శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి కళ్యాణి, గుదె రాజారావు, భగవాన్ దాస్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మహిళా ర్యాలి ప్రారంభిస్తున్న డిఎస్‌పి వెంకటేశులు

దత్తక్షేత్ర వజ్రోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని కొత్తపాలెం రోడ్డు నందు గల దత్తక్షేత్రం నందు డాక్టర్ మారెళ్ళ శ్రీ శ్రీ రామకృష్ణ వజ్రోత్సవ జయంతి వేడుకలను అత్యంత వైభవంగా శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కన్వీనర్ కె ప్రమీలదేవి, అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి నున్నా శివప్రసాదరావు, సహాయ కార్యదర్శి కరణం మురళీకృష్ణ, మరుపోకల లక్ష్మి, పెనుగొండ భువనేశ్వరి, సీతా, చంద్రకళ, బండ్ల చంద్ర, రమాదేవి, రాజేశ్వరి పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

దారా అంకయ్య 40వ వర్ధంతి సందర్భంగా మండల పరిధిలోని మట్టిగుంట గ్రామంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళానాయకులు దారా పద్మజ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో ఒంగోలులోని కిమ్స్ వైద్యశాల, డాక్టర్ ప్రసాద్ మల్టిసూపర్ స్పెషాలిటీ వైద్యశాల, రిమ్స్ వైద్యశాలకు చెందిన ప్రముఖ వైద్యులు ఈ వైద్యశిబిరంలో సేవలు అందించి ఉచితంగా మందులు అందజేయనున్నట్లు తెలిపారు. వైద్యశిబిరం ప్రారంభించడానికి మాజీ మంత్రివర్యులు బాలినేని శ్రీనివాసరెడ్డితో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హజరవుతున్నట్లు చెప్పారు.

రామాంజనేయులు మృతి పట్ల దిగ్భ్రాంతి

ప్రజాశక్తి - పర్చూరు

టిడిపి సీనియర్ నాయకులు దండ రామాంజనేయులు మృతి పట్ల టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామాంజనేయులు మృతి పట్ల సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతి టిడిపికి, కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. టిడిపి మంచి నాయకున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు టిడిపి అండగా ఉంటుందని అన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థించారు. రామాంజనేయులు మృతదేహానికి టిడిపి నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

టిడిపి కార్యకర్త
రామాంజనేయులు

గొట్టిపాటి సైకిల్ యాత్రకు ఘన స్వాగతం

ప్రజాశక్తి - అద్దంకి

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సైకిల్ యాత్ర చేశారు. మండలంలోని మోదేపల్లి గ్రామంలోని పోలేరమ్మ తల్లి, శ్రీ సీతారాముల ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సైకిల్ యాత్ర ప్రారంభించారు. ఆయన సైకిల్ యాత్రకు రాళ్ళపల్లి, కుంకుపాడు, కొటికలపూడి గ్రామాల వద్ద మహిళలు, చిన్నారులు హారతులిచ్చి స్వాగతం పలికారు. తిమ్మాయిపాలెం ఎన్‌టిఆర్ విగ్రహం వరకు సైకిల్ యాత్ర సాగింది. 10 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేస్తూ చంద్రబాబు అక్రమ అరెస్టులో ప్రభుత్వ వైఖరిని, నిర్భందాన్ని ప్రజలకు వివరించారు. అనంతరం స్థానిక అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సిపి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. చంద్రబాబు అరెస్టు, నిర్భంధం, కక్షసాధింపు ధోరణిని యావత్ ప్రజలు చూస్తున్నారని అన్నారు. జైలులో ఉన్న 2వేల మందికి ఖైదీలకన్నా చంద్రబాబుకు ఏమైనా ప్రత్యేకత ఉంటుందా అంటూ వైసిపి నేతలు అవహేళనగా మాట్లాడుతున్నారని అన్నారు. అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి ప్రత్యేక వసతులు, వైద్య చికిత్స అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదాని ప్రశ్నించారు? రాష్ట్రం విడిపోయి నప్పుడు రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్లో ఉన్న రాష్ట్రాన్ని చంద్రబాబు బస్సులో ఉండి ప్రభుత్వాన్ని నడిపి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళులా పాలన చేశారని గుర్తు చేశారు. మహిళలకు రూ.11వేల కోట్ల సబ్సిడీ ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. మహిళలు స్వతంత్రంగా జీవించేందుకు కుట్టుమిషన్, పెయింటింగ్, అల్లికలు, చిన్న చిన్న కుటీర పరిశ్రమల

ఎంఎల్ఎ గొట్టిపాటికి హారతులతో మహిళల స్వాగతం

ద్వారా ఆర్థిక ఎదుగుదలకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ, పంట భీమా పథకం, అసంఘటిత కార్మికులకు చంద్రన్నభీమా, ఆర్దిక ఇబ్బందుల వలన అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సిఎం సహాయనిధి, ఆడబిడ్డలకు తల్లి తండ్రి సంతోషంగా పెళ్ళి చేయాలనే సంకల్పంతో చంద్రన్న పెళ్లి కానుక, దుల్హాన్ పథకం, వెనుకబడిన తరగతుల వారికి సబ్సిడీపై రుణాలు మంజూరు, నిరుద్యోగ యువతకు యువనేస్తం పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. గతంలో తిమ్మాయపాలెం, గుండ్లకమ్మ నదిలో పూర్తి స్థాయిలో రెండు వైపులా అనుకొని నీళ్లు ఉండేవని, నేడు ఆపరిస్థితి లేదని అన్నారు. కనీసం గేదెలు తాగేందుకు కూడా నీరు లేకపోవడం వైసిపి ఇసుక మాఫియా పుణ్య మేనని అన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే రూ.200ఉన్న పింఛన్లను రూ.వెయ్యికి పెంచారని అన్నారు. 2018లో చంద్రబాబే మరోసారి పెంచి రూ.2వేలు చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు ఒక్కడే రూ.1800పెన్షన్ పెంచాడని అన్నారు. జగన్ పాదయాత్రలో రూ.3వేలు చేస్తానని అధికారానికి వచ్చిన తర్వాత సంవత్సరానికి రూ.250మాత్రమే పెంచి మోసం చేశాడని అన్నారు. జగన్ నాలుగేళ్లలో కేవలం రూ.750 మాత్రమే పెన్షన్ పెంచాడని అన్నారు. టిడిపి హయాంలో మహిళలకు రూ.11వేల కోట్ల సబ్సిడీ ఇచ్చిందని అన్నారు. జగన్‌రెడ్డి విద్యుత్ చార్జీల పేరుతో ప్రజల రక్తాన్ని జలగలా పీలుస్తున్నాడని అన్నారు. విద్యుత్ రంగాన్ని జగన్ సర్వనాశనం చేశాడని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వంలో విద్యుత్ చార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు. అలాంటిది జగన్ నాలుగేళ్లలో ఇప్పటికి 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. వర్షాకాలంలో కూడా అప్రకటిత విద్యుత్ కోతలతో రైతులు, ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. అవినాష్ రెడ్డికి చెందిన షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ నుంచి రూ.2624కోట్లతో నాసిరకం విద్యుత్ పరికరాలను కొని వాడటం వల్లనే విద్యుత్ కోతలు, లో వోల్టేజీ సమస్యలు ఏర్పడ్డాయని అన్నారు. ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామన్న జగన్ హామీ విషయంలో మడమ తిప్పేశాడని అన్నారు. కేంద్రం 2019లో ఇచ్చిన రూ.900కోట్ల కరవు సాయం నిధులనూ రైతుల ఖాతాల్లో జగన్ జమ చేయలేదన్నారు. రైతులను ఆదుకోవడంలో జగన్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. టిడిపి ప్రభుత్వ కాలంలో మిగులు విద్యుత్ ఉన్న ఎపి ఇప్పుడు కోతలు విధించే స్థాయికి దిగిపోయిందన్నారు. రాష్ట్రానికి పరిశ్రలను తెప్పించేందుకు పదేళ్ల ప్రణాళికతో పనిచేసే ప్రభుత్వం అవసరమని అన్నారు. అలాంటి పని టిడిపి మాత్రమే చేయగలదని అన్నారు. టిడిపిని, ప్రతిపక్షాలను అణచడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. చంద్రబాబును, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

కరపత్ర ప్రచారం చేస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి - చీరాల

ప్రజా జీవితంలో రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా, ప్రజల సమస్యలు గుర్తించి పరిష్కరించిన నిస్వార్థ సేవకుడు చంద్రబాబు అని టిడిపి ఇంచార్జి ఎంఎం కొండయ్య అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్ విధింపుకు నిరసనగా గత 35రోజులుగా వివిధ రకాలుగా నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని కెజిఎం గర్ల్స్ హైస్కూల్ సెంటర్‌లోని వ్యాపారస్తులకు కరపత్రాలు అందించారు. జగన్ ప్రభుత్వం వలన ప్రజలు, నిరాశ నిస్పృహలు చెందుతున్నారని అన్నారు. కార్యక్రమం లో టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, కొండూరు రత్నబాబు, శ్రీరాం రమేష్, కౌతరపు జనార్ధనరావు, ఉసురుపాటి సురేష్, గంజి పురుషోత్తం, పులిపాటి శేఖర్, దగ్గుబాటి వెంకటరావు, నరాల తిరుపతి రాయుడు, కొమ్మనబోయిన రజిని, కర్పూరపు సుబ్బలక్ష్మి, బుర్ల రోశయ్య, పఠాన్ గౌస్, డిల్లి రాంబాబు, కుంచాల రామాంజనేయులు, ముప్పరాజు మల్లికార్జునరావు, కర్పూరపు వెంకటేష్, కౌతరపు నాగేశ్వరి, పంచుమర్తి శ్రీనివాసరావు, కూరపాటి వరలక్ష్మి పాల్గొన్నారు.

చీరాల : చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్ విధింపుకు నిరసనగా మండలంలోని విజయనగర్ కాలనీలో టిడిపి ఇంచార్జ్ ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్ ప్రభుత్వం చంద్రబాబుపై కుట్రలు చేస్తుందని అన్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపి యిబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. ఏది జరిగినా సిఎం జగన్ బాధ్యత వహించాలని హెచ్చరించారు.

విజయనగరకాలనీలో టిడిపి కార్యకర్తల నిరసన ర్యాలి

ఆందోళనలు ఉధృతం చేయాలి

ప్రజాశక్తి - పంగులూరు

చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలో జరిగే ఆందోళనల్లో పార్టీ శ్రేణులంతా పాల్గొనాలని, అధికార పార్టీ అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మండలంలోని జనకవరం గ్రామంలో శనివారం జరిగిన టిడిపి సమావేశంలో తీర్మానించారు. ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలతో సమావేశం నిర్వహించారు. చంద్రబాబును అరెస్టు చేసినప్పటి నుండి అద్దంకిలో నిరసన కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయని, అందులో పంగులూరు మండలం నుండి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారని అన్నారు. టిడిపి అధికార ప్రతినిధి గుర్రం ఆదిశేకర్ మాట్లాడుతూ అలవలపాడు నుండి చందలూరు వరకు జరిగిన సైకిల్ యాత్ర విజయవంతమైందని అన్నారు. మండలంలో త్వరలో జరగబోయే సైకిల్ యాత్ర, ఆందోళన కార్యక్రమాల్లో కూడా పాల్గొనాలని కోరారు. వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి టిడిపి నాయకులు, కార్యకర్తలపై దాడులకు దిగుతూ అరాచక పాలన సాగిస్తుందని ఆరోపించారు. వైసిపి అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ మండల అధ్యక్షులు కుక్క పల్లి ఏడుకొండలు కోరారు. అవినీతి అక్రమాలతో కోట్లు దిగమింగుతున్న వైసిపి నాయకులు చంద్రబాబును అవినీతిపరుడుగా సృష్టించి జైలుకు పంపటం దుర్మార్గమని అన్నారు. చంద్రబాబుకు జైలులో వసతులు

టిడిపి సమావేశంలో మాట్లాడుతున్న గుర్రం ఆదిశంకర్

కల్పించకుండా మానసికంగా, శారీరకంగా హింసించటం కక్షసాధింపుకు నిదర్శనమని అన్నారు. డైరీ మాజీ చైర్మన్ బాలిన రామ సుబ్బారావు మాట్లాడుతూ ఐక్యంగా నిలబడి వైసిపి అక్రమాలను ఎండగట్టాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు చింతల సహదేవుడు, మాజీ జెడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు, రేణింగవరం మాజీ సర్పంచ్ అమర్తపూడి ఏసోబు, తెలగతోటి రాధాకృష్ణమూర్తి, నార్ని సుబ్బారావు, అల్లంనేని బ్రహ్మానందస్వామి, దూళిపాళ్ల రాజేష్, తెలుగు యువత నాయకులు జాగర్లమూడి పూర్ణచంద్రరావు, రమేష్, ఎస్‌కె వలీ, కోమటి ప్రసాద్, బెల్లంకొండ దశరథ, గుడిపాటి సుబ్బారెడ్డి, గరిమిడి జగన్మోహన్‌రావు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి నిరసన

ప్రజాశక్తి - పంగులూరు

చంద్రబాబు అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా మండలం లోని జాగర్లమూడివారిపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహం ఎదుట శనివారం రాత్రి టిడిపి కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. తెలుగు యువత నాయకులు జాగర్లమూడి పూర్ణచంద్రరావు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం కక్ష సాధింపుగా, పథకం ప్రకారం టిడిపిని, చంద్రబాబును, ఆయన కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా టిడిపి కార్యకర్తలంతా కదలి పని చేయాలని కోరారు. ప్రభుత్వం చేసే అక్రమాలు, అవినీతిని ప్రజలకు వివరించాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ధూళిపాళ్ల సుబ్బారావు,

ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద టిడిపి కార్యకర్తల నిరసన

జాగర్లమూడి కోటేశ్వరరావు, ఉప్పుటూరు హనుమంతరావు, గడ్డం తులసమ్మ, గొట్టిపాటి భాస్కరరావు, కేసిన మల్లయ్య, గొట్టిపాటి అనంతలక్ష్మి, వీరమాస కోటేశ్వరమ్మ, జరుగుల శ్రీను, చెరుకూరి సుబ్బారావు, దూళిపాళ్ల సోమయ్య, జాగర్లమూడి భూలక్ష్మి, ధూళిపాళ్ల సుబ్బారావు పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు చేస్తున్న విద్యుత్ సిబ్బంది

నాణ్యమైన విద్యుత్ సరఫరా

ప్రజాశక్తి - అద్దంకి

పట్టణంలో నార్త్ సబ్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న కొత్త ఫీడర్ పనులను, పరివర్తకంల మరమ్మత్తు పనులను విద్యుత్ ఇఇ నల్లూరి మస్తానరావు శనివారం పర్యవేక్షించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. పట్టణంలో అంతరాయలు లేని మెరుగైన విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నార్త్ సబ్ స్టేషన్ నుండి కాకానిపాలెం వరకు, సౌత్ సబ్ స్టేషన్ నుండి నాగులపాడు రోడ్డు వరకు కొత్తగా 11కెవి లైన్ వేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. పట్టణంలో 11కెవి వాసవి నగర్ ఫీడర్ నందు పరివర్తకాలకు మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని తెలిపారు. కొత్తగా పట్టణంలో నాలుగు 63కెవిఎ పరివర్తకాల ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడిఇ టీ సత్యనారాయణ, ఎఇలు ఆర్‌విఎస్ శివప్రసాద్, వి బాలకోటేశ్వరరావు, సబ్ డివిజన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్‌సిసి విద్యార్థులకు కల్నల్ సునీల్‌గౌతమ్ అభినందన

దేశ సేవలో భాగస్వామ్యం కావాలి

ప్రజాశక్తి - చీరాల

దేశ సేవలో అందరూ భాగస్వాములు కావాలని ఎన్‌సిసి 23వ ఆంధ్రా బెట్టాలియన్ కల్నాల్ సునీల్ గౌతమ్ అన్నారు. స్థానిక విఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న ఎన్‌సిసి శిక్షణా శిబిరంలో విద్యార్థులకు ఎన్‌డిఆర్ఎఫ్ బృందం ప్రకృతి విపత్తుల నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. ఎన్‌సిసి విద్యార్థులు ప్రకృతి వైపరీత్యాలు, మానవ తప్పిదాల వలన జరిగే విపత్తులను ఎలా ఎదురుకోవాలనే పలు అంశాల గురించి విద్యార్థులకు వివరించారు. అవసరమైన సందర్భాలలో దేశ సేవలో ఎన్‌సిసి విద్యార్థులు తమ ఉనికిని చాటుకోవాలని అన్నారు. అనంతరం కల్నాల్ సునీల్, హావల్దార్ గాలయ్య, 13మంది ఎన్‌సిసి క్యాడెట్లతో రక్త దానం చేశారు. రక్త దాన ఆవస్యకతను తెలిపారు.

అనాథ పిల్లలకు రోటరీ ప్రతినిధుల ఆర్థిక సహాయం

అనాథ పిల్లలకు రోటరీ ఆర్థికసాయం

ప్రజశక్తి - చీరాల

సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రోటరీ క్లబ్ సీనియర్ మెంబర్, న్యాయవాది బండారుపల్లి హేమంత్ కుమార్ అన్నారు. ఆయన వివాహదినోత్సవం సందర్భంగా శనివారం పేరాల శృంగారపేటలో చదువు కొంటున్న ఏడుగురు అనాథ పిల్లలకు రూ.10వేలువైన 11రకాల వస్తువులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ మామిడాల శ్రీనివాసరావు, పోలుదాసు రామకృష్ణ, దోగుపర్తి వెంకట సురేష్, రవి ప్రసాద్, అరుణకుమారి పాల్గొన్నారు.

విద్యుత్ భారాలపై పోరు

విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై విద్యుత్ భారాలు మోపుతున్న నేపథ్యంలో మరో బషీర్ బాగ్ తరహా విద్యుత్ పోరాటానికి వామపక్ష పార్టీలు సన్నద్ధమయ్యాయి. వ్యవసాయ రంగానికి, గృహ వినియోగదారులకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనిపక్షంలో దశల వారీ పోరాటం తప్పదని ప్రభుత్వాన్ని వామపక్ష పార్టీలు హెచ్చరించాయి. ఈ మేరకు దశల వారీ పోరాట కార్యక్రమాలకు పిలుపునిచ్చారు. ఈ నెల 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు గ్రూప్ మీటింగ్‌ల ద్వారా గ్రామగ్రామాన ప్రచార ఉద్యమం సాగించారు. 12న జిల్లాల్లోని అన్ని మండల కేంద్రాలలో, జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రజా బ్యాలెట్ నిర్వహించారు. 14న విద్యుత్ సమస్యలపై కలిసి వచ్చే ఇతర పార్టీలు, ప్రజాసంఘాలతో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ నెల 16వ తేదీన కలెక్టరేట్ కార్యాలయాల వద్ద నిర సన సభ నిర్వహించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిర్ణయం మేరకు రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ విద్యుత్ సంస్కరణలను వేగంగా అమలుచేసేందుకు పూనుకుంటున్నారు. వ్యవసాయ విద్యుత్ మోటార్లకే కాకుండా గృహ వినియోగదారులకు కూడా స్మార్ట్ మీటర్లు బిగించేందుకు అదానీతో అగ్రి మెంట్ చేసుకున్నారు. సర్దుబాటు ఛార్జీలు, సర్‌ఛార్జీలంటూ ఆరు రకాల పేర్లతో ప్రజలపై ఇప్పటికే భారాలు మోపారు. అధిక ధరల భారాలు మోస్తు న్న ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం మరింతగా పెరిగింది. పెరిగిన విద్యుత్ భాగాలకు నిరసనగా చేపట్టిన దశలవారీ పోరాటంలో విద్యుత్ వినియోగదారులైన రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు పాల్గొని మద్దతు తెలపాలని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి.

సామాజిక న్యాయం దళిత గిరిజనుల హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో దళిత గిరిజనులపైన దాడులు పెరిగిపోయాయి. దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ఎన్ని చట్టాలు ఉన్నా దళిత, గిరిజన మహిళలకు రక్షణ లేకుండా పోయింది. ఈ అంశాల్ని చట్టసభల్లో ప్రస్తావించకుండా మతాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతూ అధికారాన్ని కాపాడుకునే కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దేశవ్యాప్తంగా చేపట్టిన ఈ సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ 4న చలో పార్లమెంటు కార్యక్రమం నిర్వహించటం జరుగుతోంది. కెవిపిఎస్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

వర్షాభావ పరిస్థితులు ఈ సీజన్‌లో రైతులను కలవరపెడుతున్నాయి. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో లక్షలాది ఎకరాలకు సాగునీరందించే సాగర్ కాలువకు ఖరీఫ్‌లో నీటి విడుదల జరగలేదు.మూడు రోజుల క్రితం తాగునీటి అవసరాలు, చెరువులు నింపడం కోసం సాగర్ కాలువకు నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాలువకు కూడా అంతంత మాత్రం గానే సాగునీటి సరఫరా జరగుతుంది. పట్టిసీమ, పులిచింతల ద్వారా రాష్ట్రప్రభుత్వం సాగునీరు రప్పించే చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. ప్రస్తుతం ఆరుతడి పంటలకు కూడా సరిపడా సాగునీరు లభించే పరిస్థితి లేదు. సాగునీటి కొరత దష్ట్యా అధికారులు ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంది. సాగునీటి కొరత కారణంగా వరి పంట సాగు వద్దని ప్రభుత్వం ప్రకటించటంతో రైతులు ప్రత్యామ్నాయ పంటల గురించి ఆలోచిస్తున్నారు. కానీ ఏ పంట సాగుచేయాలో అర్థం కాని అయోమయ పరిస్థితుల్లో రైతులున్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయాధికారులు రైతులకు తగిన అవగాహన కల్పించాలి. రాష్ట్రప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు అందించి రైతులను ఆదుకోవాల్సి ఉంది.

ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అధికార వైసిపి పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ప్రతి సోమవారం ప్రభుత్వం కార్యాలయాల్లో జరుగుతున్న స్పందనకు తోడుగా జిల్లా అధికార యంత్రాంగం యావత్తూ మండల కేంద్రాలకు వెళ్లి అక్కడి ప్రజల సమస్యల పరిష్కారం కోసం జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో అర్జీదారులు పెద్ద సంఖ్యలో పాల్గొంటూ తమ సమస్యలపై కలెక్టర్‌కు అర్జీలు ఇస్తున్నారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేరుతో రాష్ట్రప్రభుత్వం నెల రోజుల పాటు నిర్వహిస్తున్న వైద్యశిబిరాలకు ప్రజలు విశేషంగా హాజరవుతున్నారు. ఈ వైద్య శిబిరాల్లో స్థానిక వైద్యులే కాకుండా ప్రైవేట్ రంగంలోని ప్రత్యేక వైద్యుల నిపుణులు కూడా పాల్గొని వైద్యపరీక్షలు చేస్తున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు ఇస్తున్నారు.

'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' అనే కార్యక్రమం కూడా అధికార వైసిపి చేపట్టింది. గ్రామాలు, పట్టణాల్లో ఈ నెల 9 నుంచి ఈ కార్యక్రమంపై అవగాహన సభలను నిర్వహిస్తున్నారు. వైసిపి నేతలు, సచివాలయ జేసిఎ కన్వీనర్లు, గృహసారథులు.. పార్టీ జెండాలు ఎగురవేయడం లాంటి కార్యక్రమాలు చేపట్టనున్నారు. గడపగడపకూ ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింపులో భాగంగా దీన్ని చేపట్టారు.

అధికార వైసిపి ఎన్నికల సన్నాహాల్లో భాగంగా పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టగా ప్రతిపక్ష టిడిపి నేతలు, కార్యకర్తలు తమ నేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా పలు కార్యక్రమాలు చేపట్టారు. నిరాహార దీక్షలు చేస్తున్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని అసమర్థ ప్రభుత్వం ఎమర్జెన్సీ పాలనను సాగిస్తుందని విమర్శిస్తూ పలు రూపాల్లో పోరాటాలు చేస్తున్నారు. చంద్రబాబు అరెస్టుతో టిడిపి శ్రేణులు బయటకు వచ్చి పోరుబాట పట్టారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ ఏ ప్రభుత్వమైనా తమ ముందు ఉన్న ప్రభుత్వం కంటే అభివద్ధి కార్యక్రమాలు ఎక్కువ చేపట్టి ప్రజలకు మరిన్ని సేవలు అందించి ప్రజలలో గుర్తింపు కోసం పని చేస్తారని, కానీ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అందుకు పూర్తి విరుద్ధమైన కార్యక్రమాలు చేపడుతోందని టిడిపి నేతలు ఆరోపిస్తున్నారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

కరెంటు ఛార్జీలకు వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-అద్దంకి

విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ, ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తగ్గించాలని కోరుతూ అద్దంకి పట్టణంలోని బంగ్లా రోడ్డు వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారాలు మోపుతున్నారని, రాష్ట్రంలో విద్యుత్ బిల్లులు చూస్తే షాక్ కొట్టే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ బిల్లుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా అమలుచేస్తున్నారని, అందులో భాగంగానే విద్యుత్ స్మార్ట్‌మీటర్ల ప్రతిపాదనని ముందుకు తీసుకొచ్చేసి.. అదానీ కంపెనీతోటి ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. మీటర్ల తయారీ భారాన్ని కూడా వినియోగదారులపై మోపుతున్నారని అన్నారు. 2014 నుంచి 2019 వరకు వాడుకున్న విద్యుత్‌కి సర్దుబాటు చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో నేడు అదనపు బిల్లులను ప్రజలపై రుద్ది వసూలు చేస్తున్నారని, ఇది చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ఒకవైపు అన్ని రకాల నిత్యావసర వస్తువుల ధరలూ రోజురోజుకి ఆకాశాన్ని అంటుతుంటే ధరలను అదుపు చేయలేని ప్రభుత్వాలు మరోవైపు నుండి దొడ్డిదారిన విద్యుత్ ఛార్జీలు పెంచడం దుర్మార్గపు చర్య అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, ట్రూఅప్ ఛార్జీలు పూర్తిగా రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రజల సహకారం తీసుకొని మరింత ముందుకు వెళ్తామన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వినోద్, పొనక రామాంజనేయులు, తంగిరాల వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు కేఎల్‌డి ప్రసాద్, తన్నీరు సింగరకొండ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంగయ్య



పార్టీలో చేరిన వారితో బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరిస్తాం

ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-కొత్తపట్నం

ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అన్నారు. కొత్తపట్నం మండలం గుండుమాల గ్రామ పంచాయతీలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మూడోరోజైన శనివారం బాలినేని శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ గడపగడపకూ తిరిగేటప్పుడు మొదటి రోజు ప్రజలు బీచ్ రోడ్డు కావాలని కోరగా ఆ బీచ్ రోడ్డుకు వెంటనే జడ్పీ నిధులు శాంక్షన్ చేయించి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలియజేశారు. బాలినేని దష్టికి గ్రామస్తులు పలు సమస్యలను తీసుకొని వచ్చారు. పొలాలు ఆన్లైన్ సమస్యలు, ఇంటి స్థలాల సమస్యలు, కొత్త ఇల్లు నిర్మించుకునేందుకు మరియు రోడ్లు, డ్రైనేజీ.. తదితర సమస్యలను తెలియజేశారు. పిన్నివారిపాలెంలో నిర్మించిన హేచరీ వ్యర్థాలను సముద్రంలో వదలడం వల్ల చేపల వేట తగ్గిందని గ్రామస్తులు వాపోయారు. ఆయన వెంటనే సంబంధిత అధికారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మోటుమాల గ్రామంలో 30 మంది జనసేన కార్యకర్తలు బాలినేని సమక్షంలో వైసీసీలో చేరారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ ఆల్లా రవీంద్రారెడ్డి, గుండమాల సర్పంచ్ కరాని జయరాం, తాసిల్దార్ బివి రమణారావు, ఎంపీడీవో పి సుజాత, మోటుమాల సర్పంచ్ గోపి, పంచాయతీరాజ్ ఏఈ శేషగిరి, పంచాయతీ కార్యదర్శి లావణ్య పాల్గొన్నారు.

20, 21 తేదీల్లో క్విజ్ పోటీలు

ప్రజాశక్తి- ఒంగోలు కలెక్టరేట్:

ప్రజానాట్యమండలి కళాకారుడు, సంచలన సినీ దర్శకుడు టి కష్ణ 37వ వర్ధంతి కార్యక్రమాలు ఈనెల 20 21 తేదీలలో ఒంగోలు సివిఎన్ రీడింగ్ రూమ్ లో జరుగుతున్నాయని టి.కృష్ణ మెమో రియల్ కల్చరల్ సొసైటీ కమిటీ సభ్యులు పివిఆర్ చౌదరి ఓ ప్రకటనలో తెలి పారు. 20న క్విజ్ పోటీలు జూనియర్స్, హై స్కూల్ విద్యార్థులు, అనంతరం సీనియర్స్ కాలేజీ విద్యార్థులకు జరుగుతాయన్నారు. ఈనెల 21న పాటల పోటీలు ప్రారంభమవుతాయన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు 21వ తేదీ సాయంత్రం జరిగే బహిరంగ సభలో టి కష్ణ తనయుడు సినీ హీరో గోపీచంద్ బహుమతి ప్రదానం చేస్తారన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండలంలోని హనుమాపురంలో ఒంగోలు వెంకటరమణ వైద్యశాల అధినేత కె.వెంకట రమణారావు మూడో వర్థంతి సంద ర్భంగా శనివారం నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరాన్ని వెంకటరమణ వైద్యశాల డాక్టర్లు చంద్రశేఖర్, సీతారామయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వెంకట రమణారావు ఒంగోలులో వెంకటరమణ వైద్యశాల ఏర్పాటు చేసి 50 సంవత్సరాల పాటు వైద్య సేవలందించారన్నారు. శిబిరంలో డాక్టర్లు సుధాకర్, రామారావు సుమారు 400 మందికి పైగా వైద్యపరీక్షలు చేసి.. మందులు అందజేశారు.